







కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 20 ఆగష్టు , 2025 16 పేజీలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కంచె చేను మేసింది అంటే విచిత్రం అనుకుంటాం.. కానీ నమ్మక తప్పదని కొన్ని ఘటనలు చూసినప్పుడు, విన్నప్పుడు ఇట్టే అర్థం అవుతుంది... కరీంనగర్ జిల్లా పౌరసరఫరాల శాఖ( డిస్ట్రిక్ట్ సివిల్ సప్లయ్)లో అధికారుల చేతివాటం బయటపడింది...ఈ విషయంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

# సివిల్ సప్లయ్‌లో గోల్‌మాల్

## సీజ్ చేసిన సిలిండర్లు మాయం

కేసులు చేసి సీజ్ చేసిన సిలిండర్లు ఎక్కడ

2వ పేజీలో...



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రైతులను నిండ ముంచిన కావేరి సీడ్స్ యాజమాన్యం న్యాయవిచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని, రైతాంగానికి నష్టపరిహారం ఇప్పించాలని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం ఆయన జమ్మికుంటలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో కావేరి సీడ్స్ యాజమాన్యం మేల్, ఫిమేల్ (హైబ్రిడ్) వరిధాన్యాన్ని కావేరి సీడ్స్ కంపెనీ ఆర్గనైజర్లు గ్రామాలలో వేలాది ఎకరాల వరి సీడ్ రైతులకు ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో కంపెనీ ఆర్గనైజర్లు ప్రతినిధులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పిన విధంగా దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75-85 వేల రూపాయలు ఇస్తామని రైతులకు నమ్మబలికి హామీ ఇచ్చారని, మరికొన్ని ప్రాంతాలలో ఆర్గనైజర్లు రైతులకు ప్రభుత్వ బాండ్ పేపర్లపై షురిటీ రాసి ఇచ్చారని సంపత్‌రావు వెల్లడించారు.

2వ పేజీలో...

## రైతులను నిండ ముంచిన కావేరి సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : బిజెపి జిల్లా నేత ఎర్రబెల్లి

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

## ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి : కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు.



2వ పేజీలో...



16వ పేజీలో...

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో

# అవకతవకలు

- ఇండ్లు భూములు ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

## ప్రభుత్వం సరఫరా చేసే మందులపై అవగాహన కల్పించాలి

## ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి : కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షి ంచారు. గంగాధర పిహెచ్సిలో 28 ప్రసవాలు జరగడం పట్ల అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేస్తూనే రెండవ స్క్రీనింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. చాలా మంది మహిళలు రెండవ సారి ఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. చాలామంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేటుగా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక కేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏ.ఎన్.ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్.ఎం.పి సర్వే సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు. బరువు



తక్కువ పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని టీబి నిర్మూలన అధికారి ని ఆదేశించారు. టీబీ వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్ష కు పంపాలని పిహెచ్ సి వైద్యులను ఆదేశించారు. వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిన మెహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, పిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

### సౌర విద్యుత్ కల్పనకు

# సమాయత్తం

### బిల్లుల చెల్లింపుకు ఊరట

### వివరాలు సేకరిస్తున్న అధికారులు

### ప్రభుత్వ కార్యాలయాలకు సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

### విద్యుత్ వినియోగం ఆధారంగా వివరాల సేకరణ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారి సంఖ్య అధికమవుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సంబంధించి కనెక్షన్ల సంఖ్య పెరుగుతూ పోతుంది. విద్యుత్తు లేకుండా ఏ ఒక్కరు కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. పది నిమిషాలు కరెంటు లేకపోతే ఉక్కిరిబిక్కిరి అవుతారు. విద్యుత్ కోసం ఎదురు చూస్తుంటారు. మానవుడి జీవితంలో విద్యుత్తు కూడా రోజువారి వస్తువుగా మారింది. ఈ క్రమంలోనే విద్యుత్ వినియోగము పెరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాలలో సైతం విద్యుత్ వాడకం అధికమైంది. కార్యాలయ పనులు ఉన్నప్పుడు కొన్ని సందర్భాల్లో రాత్రి 10 గంటల వరకు కూడా సిబ్బంది పనులు చేస్తుంటారు. దీంతో విద్యుత్తు బిల్లులు అధిక మొత్తంలో వస్తున్నాయి. ప్రభుత్వానికి బిల్లులు చెల్లించటం భారంగానే పరిణమించింది. వేలు, లక్షల్లో బిల్లులు చెల్లించాలంటే ఆర్థిక భారం అవుతుంది. జిల్లా కలెక్టరేట్ వంటి కార్యాలయాల్లో మరింత ఎక్కువ విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. బిల్లుల భారం తగ్గించేందుకు గాను ప్రభుత్వము ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది. అన్ని ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించి వివరాల సేకరణలో పడింది. విద్యుత్తు బిల్లుల చెల్లింపు భారమైన నేపథ్యంలో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే బిల్లులు తగ్గనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ(టీజీ రెడ్కో) అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అధికారులు వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. కలెక్టరేట్ కార్యాలయంలో సౌర విద్యుత్ వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఉన్నాయి. మరికొన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయితే పక్కాభవనాలు ఉన్న కార్యాలయాలలో మాత్రమే ముందుగా సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రెడ్ కో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో వివిధ శాఖలకు సంబంధించి కార్యాలయాలు ఉన్నాయి. కొన్ని పక్కాభవనాల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మండల పరిషత్, తాసిల్దార్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, ఆస్పత్రి, పశువైద్యశాల, సహకార సంఘాలు, విద్యా సంస్థలు, తదితర కార్యాలయాలు ఉన్న సంగతి తెలిసిందే. ప్రతి కార్యాలయంలో సిబ్బంది విధులను నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యుత్ బిల్లులు పెద్ద మొత్తంలోనే వస్తున్నాయి. ఈ క్రమంలో పక్కాభవనాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, భవనాలు ఎంత విస్తీర్ణం లో ఉన్నాయి, అక్కడ ఎంత విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది తదితర వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. మండల కేంద్రంలోని పక్కా భవనాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలకు తప్పనిసరిగా సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. విద్యుత్ వినియోగం వివరాలను తెలుసుకుంటున్నారు. ఒక్కొక్క కార్యాలయానికి నెలకు ఎంత బిల్లు వస్తుంది వివరాలు రాబడుతున్నారు. ఆ తర్వాత రెండు కేటగిరీలుగా విభజించి సోలార్ విద్యుత్ ప్లాంట్లను అమర్చనున్నారు. తక్కువ విద్యుత్తు వినియోగము ఉన్న కార్యాలయాల్లో ఎల్టీ సర్వీస్ కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. విద్యుత్ వినియోగము ఎక్కువగా ఉన్న భవనాలకు హెచ్ టి సర్వీస్ కింద సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. 2000 రూపాయల నుంచి 3000 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చే కార్యాలయాలకు ఎల్టి సర్వీస్ కింద మూడు నుంచి ఐదు కిలోవాట్ల సామర్థ్యంతో కూడిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా విశాల భవనాలలో అధిక విద్యుత్ వినియోగించే వాటికి హెచ్ టి సర్వీస్ కింద 100 కిలో వాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. వివరాల సేకరణ పూర్తికాగానే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. ఆ తర్వాత ప్రభుత్వము ఆమోదించి బడ్జెట్ కేటాయిస్తుంది. టెండర్లు ఆహ్వానించి సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు అమలు చేస్తున్నారు. ప్రస్తుతము రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. లోటు బడ్జెట్ తో ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారం తగ్గించుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. పలు సందర్భాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించక కనెక్షన్లు కట్ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీంతో కార్యాలయాల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ప్రభుత్వము సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు నిర్ణయం తీసుకుంది.




# సివిల్ సప్లయ్‌లో గోల్ మాల్

### సీజ్ చేసిన సిలిండర్లు మాయం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కంచె చేను మేసింది అంటే విచిత్రం అనుకుంటాం.. కానీ నమ్మక తప్పదని కొన్ని ఘటనలు చూసినప్పుడు, విన్నప్పుడు ఇట్టే అర్థం అవుతుంది... కరీంనగర్ జిల్లా పౌరసరఫరాల శాఖ( డిస్ట్రిక్ట్ సివిల్ సప్లయ్)లో అధికారుల చేతివాటం బయటపడింది...ఈ విషయంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

**సీజ్ చేసిన సిలిండర్లు ఎక్కడ:**

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు 2024 సంవత్సరంలో తనిఖీలు చేపట్టి 157, 2025లో ఇప్పటివరకు 109 సిలిండర్లు సీజ్ చేసినట్లు అధికారంగా ప్రకటించారు.. మరి కేసులు చేసి సీజ్ చేసిన సిలిండర్లు ఎక్కడ ఉన్నాయో వివరాలు వెల్లడించడంలో మాత్రం అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు...కేసు కట్టిన తర్వాత సీజ్ చేసిన సిలిండర్లు ఎక్కడ ఉన్నాయి, వాటిని ప్రభుత్వానికి ఇచ్చారా లేక ఎక్కడైనా ఉంచితే అందుకు సంబంధించిన వివరాలు,సంబంధిత పత్రాలు మాత్రం అధికారులు వెల్లడించడం లేదు....

**నిబంధనలు ఇలా:**

సాధారణంగా వ్యాపార అవసరాల నిమిత్తం ఉపయోగించాల్సిన గ్యాస్ సిలిండర్ కు బదులు గృహ అవసరాలకు వినియోగించే వాటిని కొంతమందిని వాడుతున్నారు.నిబంధనల ప్రకారం గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పడితే కేసులు నమోదు చేసి సిలిండర్ ను సీజ్ చేయాలి.అక్రమంగా వాడిన వారిపై కేసులు పెట్టి, జరిమానా విధించి సిలిండర్లను సంబంధిత కంపెనీ డీలర్ లకు అప్పగించాలి. అయితే ఇవేవీ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు వర్తించవు.కేసులు పెట్టడం సిలిండర్ లను సీజ్ చేయడం వాటిని అడ్డదారిలో అమ్ముకోవడం మాత్రమే తెలుసు.గడిచిన రెండేళ్లుగా కేసులు చేసి సీజ్ చేసిన సిలిండర్లను ఇప్పటివరకు కంపెనీలకు అప్పగించకపోవడం, వినియోగించిన వారికి తిరిగి ఇవ్వకపోవడం అధికారులకే చెల్లింది.కనీసం కేసు పెట్టీ జరిమానా విధించాలని నిబంధనలు ఉన్న అమలు చేసేవారు సివిల్ సప్లయ్ లో కరువయ్యారు... ఈ విషయంపై ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపితే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది...కరీంనగర్ జిల్లా పౌర సరఫరా అధికారిని ఈ విషయంపై వివరణ కోరితే కేసులు పెట్టీ సీజ్ చేసిన సిలిండర్ల పూర్తి వివరాలు వెల్లడించకపోగా,సమాధానం చెప్పకుండా దాటవేశారు...

### శ్రీనివాస గోవిందా..


# గోవిందా...!?

### - ఆలయ 'కీలక' ఉద్యోగి బదిలీ..

### - ఫలించిన 'ప్రభాతవార్త' వరుస కథనాలు..

### - కాళేశ్వరంలో హర్షం వ్యక్తం చేస్తున్న వైనం..!

**కాళేశ్వరం, ఆగష్టు 19, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో 'కీలక' ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్ దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు బదిలీ వేటు వేశారు. డిప్యూటేషన్‌పై మంచిర్యాల జిల్లా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. కాగా అక్కడే సీనీయర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.చంద్రశేఖర్‌ను కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ అనేక అవినీతి ఆరోపణలు




ఎదుర్కోవడంతో పాటు 'ప్రభాతవార్త' అనేక కోణాల్లో దర్యాప్తు చేపట్టి వరుస కథనాలను ప్రచురించింది. దీంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమీషన్, సహాయ కమీషనర్‌లు ఇటీవలె కాళేశ్వరంకు చేరుకొని విచారణ చేపట్టారు. ఈనేపథ్యంలో మంగళవారం ఆలయ సూపరింటెం డెంట్ శ్రీనివాస్ డిప్యూటేషన్‌పై మంచిర్యాల జిల్లా గూడెంకు బదిలీ అయినట్లు ఆలయ అధికారులు ఉత్తర్వులు వెలువరిచారు. కాగా కాళేశ్వరం లో కొంతమంది బదిలీ అనే 'వార్త' వినగానే ఆనందంతో సంబరాలు నిర్వహించుకున్నట్లు తెలిసింది. మరికొంతమంది అయితే ఏకంగా సోషల్ మీడియా వేదికగా కొన్ని వ్యాఖ్యలను జోడించి హర్షం వ్యక్తం చేసినట్లు తెలిసింది. 'ప్రభాతవార్త' వరుస కథనాలు వెలువరించడంతో డిప్యూటేషన్‌పై బదిలీ వేటు పడడంతో 'ప్రభాతవార్త' వరుస కథనాలు ఫలించనట్లయింది. ఏది ఏమైనా కానీ ఓ అధికారిపై ఇంత వ్యతిరేఖత ఉండడం బహుశా ఇదే మొదటి సారి కావచ్చుననే చాలా మంది ఈ విషయం పట్ల చర్చించుకోవడం కొసమెరుపు.

## చదువుకు పేదరికం అడ్డు కాకూడదు: మాజీ ఎమ్మెల్యే కందాళ చేయూత.!..



*తిరుమలాయపాలెం,ఆగస్టు 19 (ప్రభాత వార్త)*

పేదింటి విద్యా కుసుమానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేయూతనిచ్చారు. మండలంలోని రాజారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది.డాక్టర్ కావాలన్న తన చిరకాల కోరికను నెరవేర్చుకోవడానికి ఆర్థికంగా సరైన ప్రోత్సాహం లేకపోవటంతో ఇంటి వద్దే ఉంటుంది.సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి,రంగాపురం బాలకృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ బాణాల మధుసూధన్ రెడ్డి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ దృష్టికి తీసుకెళ్లగా ఆయన త్రివేణిని హైదారాబాద్ లోని తన నివాసానికి పిలిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు.పూర్తి వివరాలు ఆమెను అడిగి తెలుసుకుని డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని నెరవేరుస్తానని ఆయన తెలిపారు.నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం శ్రీ చైతన్యలో మెడికల్ అకాడమీలో చేర్పించి సగం ఖర్చును భరిస్తానని కందాళ హామీ ఇచ్చారు.క్రమశిక్షణతో చదివి డాక్టర్ సీటు సాధించి,సమాజానికి, గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్న మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. సందర్భంగా త్రివేణి కందాళ కి కృతజ్ఞతలు తెలిపారు.

## టీబీ రహిత సమాజ నిర్మాణానికి కృషి



*కామేపల్లి,ఆగష్టు 19 ప్రభాత వార్త:*

కామేపల్లి రైతు వేదికలో టీబీ అలెర్ట్ ఇండియా వారి ఆధ్వర్యంలో పీడియాట్రిక్ టీ బి పై మంగళవారం అవగాహ న కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ టెక్నికల్ ఆఫీసర్ హేపిజ,స్టేట్ మెంటర్ ఆఫీసర్ ఉషారాణి,కామేపల్లి పీహెచ్సీ డాక్టర్ శిరీష వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు.పుట్టిన దగ్గర నుండి 14 సంవత్స రాల లోపల బాల బాలికలకు వచ్చే టీ బి వ్యాధిపై ఏవిధంగా వస్తుంది, లక్షణాలు ఏమిటి వచ్చిన తర్వాత ట్రీట్మెంట్ వివరాలు పూర్తిగా వివరించడం జరిగింది.టీబీ రహిత సమా నిర్మాణం కొరకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ కోఆర్డినేటర్ ప్రభాకర్, హెచ్ ఇ వో కే. వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు శ్రీనివాస్,రాధాకృష్ణ,నరేందర్,,,,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పిడిఎంఒస్,స్టాఫ్ నర్స్ పుష్పలత,ఎల్ టి కె.ఉమామహేశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్సీ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

*కామేపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త :*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వ హించారు.ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మెమోరండం ను డాక్టర్ శిరీష కు అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితోషిక మును వెంటనే మంజూరు చేసి చెల్లించాలని కోరారు.రూ. 18000 ను ఫిక్సుడ్ వేతనంగా ప్రకటించాలని, పిఎఫ్,ఈఎస్ ఐ,ఉద్యోగ భద్రత కల్పించా లని, .ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధులు కొర్ర నీల, ఏ.రేఖ, హట్కర్ బుజ్జి, ఈ.నాగమణి,బి.బుజ్జి, ఏ.చంద్రకళ, కే.విజయ, ప్రమీల, రాంబాయి, నాగలక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో గల్లంతైన ఇద్దరి మృతదేహం లభ్యం

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*





మహారాష్ట్ర వరదల్లో గల్లంతైన జగిత్యాల టి ఆర్ నగర్ కు చెందిన పాషా భార్య హసీనా మృతదేహం మంగళవారం ఉదయం లభ్యం కాగా సాయంత్రం సమీనా మృతదేహాన్ని గుర్తించారు మరో మృతదేహం కోసం గాలింపు కొనసాగుతుంది ఇప్పటికే బాధిత కుటుంబాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి

## విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలి



*ప్రభాతవార్త కోనరావుపేట*

ఎ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని మండల విద్యాధికారి మురళి నాయక్ అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి టి ఎల్ ఎం మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ టీచర్ లెర్నింగ్ మెటీరియల్ను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తయారుచేసిన వస్తువులను విద్యార్థులకు బోధించారు. వివిధ రకాలుగా తయారుచేసిన టిఎల్ఎం పరికరాలు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ రాజేశం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ను కలిసిన సింగిల్ విండో పాలకవర్గం.

*ప్రభాతవార్త కోనరావుపేట*



కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య తో పాటు సింగిల్ విండో పాలకవర్గం ప్రభుత్వ ఆది శ్రీనివాసులు మంగళవారం కలిసి సన్మానించారు. సందర్భంగా సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ సింగిల్ విండో పాలకవర్గాన్ని ఆరు నెలల పాటు కొనసాగాలని ప్రభుత్వం పొడిగించిన దానికి సంతోష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసను సన్మానిం చడం జరిగిందని అన్నారు. సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి డైరెక్టర్లు రమేష్ రెడ్డి కిషన్ రెడ్డి పారెల్లి రాజు డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు

*బూర్గంపహాడ్, ప్రభాత వార్త:*

ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో ఇద్దరు నిందుతులను సీఐ నాగరాజు ఆదేశాలతో ఎస్ఐ మెడ ప్రసాద్ అరెస్ట్ చేసి విలేకరుల ముందు సోమవారం ప్రవేశపెట్టారు. ఈ ఘటనకు సంబంధించి సిఐ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం మృతుని తల్లి భద్రాచలం కు చెందిన కడియం రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకుమల్లెల మడుగు గ్రామం, అశ్వాపురం మండలానికి చెందిన మృతుడు కడియం సర్వేశ్వరరావు (32) ఈనెల 11వ తేదీ రాత్రి సుమారు 12 గంటలకు మోతె గ్రామంలో ఎస్ కె జావేద్ ఇంటి ముందర మృతుడు కడియం సర్వేశ్వరరావుతో టేకులపల్లి మండలం బొమ్మనపల్లికి చెందిన నిందితుడు శివ ఇంటిదగ్గర గ్యాస్ సిలిండర్ చెప్పకుండా తెచ్చాడని కారణంతో నిందితులు కొండల సంతోష్, చర్లపల్లి శివలు గొడవ జరగగా ఈ గొడవలో నిందితులు ఇద్దరు కలిసి సిమెంటు డంబెల్ తో మృతిని తలపై కొట్టగా మృతుడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ 16వ తేదీన చనిపోయాడు అని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



*చందుర్తి,ఆగస్టు 19: ప్రభాతవార్త*

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో మండల ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రేణుకా మాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో అసోసియేషన్ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేశారు, అనంతరం కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ సోషల్ అధ్యక్షులు రాపెల్లి గంగాధర్, కోశాధికారి బత్తుల ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సురేష్,సభ్యులు లింగయ్య,రాంప్రసాద్, శ్రీకాంత్, రమేష్, సుభాష్,సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులు నిబంధనలో పాటించాలి సిఐ



చందుర్తి,ఆగస్టు 19: ప్రభాతవార్త డీజే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చందుర్తి సిఐ. వెంకటేశ్వర్లు అన్నారు,చందుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది డీజే నిర్వాహకులను మంగళవారం తాహసిల్దార్ సిహెచ్. శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల నిర్వాహకులకు డిజె సౌండ్ సిస్టంను అద్దెకు ఇవ్వకుండా ముందు జాగ్రత్తగా వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా,భక్తి భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.నిబంధనలు ఉల్లగించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజే యజమానులు కౌన్సిలింగ్ లో ఇచ్చిన హామీని తప్పక పాటించాలని సూచించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీడీ స్కాలర్ షిప్ లకు దరఖాస్తుల ఆహ్వానం

*చందుర్తి, ఆగస్టు 19: ప్రభాతవార్త*



ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎల్.రాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి ప్రోత్సాహక స్కాలర్ సిప్ ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 1నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆగస్టు 31 లోగా,ఇంటర్ నుంచి డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సు చదివే విద్యార్థులకు అక్టోబర్ 31 వరకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థి పాస్ మార్క్ మెమో, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రం కార్మికురాలి బీడీ కంపెనీ,గుర్తింపు కార్డు అపాయింట్మెంట్ లెటర్ సంబంధించిన పత్రాలతో బుధవారం చందుర్తి రైతు వేదికలో ఉదయం 11 గంటల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె తెలిపారు.

# కోరుట్ల వార్త

## విద్యుత్ ప్రమాదాల నివారణకు సహకరించాలి

ప్రజల ప్రాణాల పరిరక్షణ లక్ష్యంగా పని చేద్దాం

విద్యుత్ డివిజన్ అధికారి మధుసూదన్

**కోరుట్ల, ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాల నివారణకు సహకరించి ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా పని చూద్దామని విద్యుత్ డివిజన్



అధికారి మధుసూదన్ అన్నారు. మంగళ వారం కోరుట్ల పట్టణంలో వినాయక ఉత్సవాల శోభయాత్ర వెంబడి ఉన్న విద్యుత్ లైన్లను విద్యుత్ డివిజన్ అధికారి మధుసూదన్ పరిశీలించారు. పట్టణంలోని వినాయక విగ్రహాల తయారీ, తరలింపు సమయంలో విద్యుత్ స్థంబాలకు ఏర్పాటు చేసిన అతి తక్కువ ఎత్తులో ఉన్న డిష్, ఇంటర్నెట్ కేబుల్స్ గాంధి రోడ్ లో పోల్ నెంబర్ ఎం5 పై తొలగించడం జరిగింది. విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా అడ్డుగా ఉన్న కేబుల్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్ 3 రోజులలో సరిచేసుకొని విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ప్రమాదాల నివారణే ధ్యేయంగా సిబ్బంది పనిచేస్తున్న వేళ డిష్, ఇంటర్నెట్ కేబుల్స్ అపాయం కలిగిస్తున్నాయని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు సహకరించి ప్రజల ప్రాణాల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న విద్యుత్ అధికారులకు సహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయక నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ లైన్ల కింద మండపాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్ పల్లి ఏడిఈలు రఘుపతి, మనోహర్, కోరుట్ల ఏఈలు శ్యామ్, సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భీమారం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తు చర్యల భాగంగా భీమారం మండలంలోని పలు గ్రామాల్లోని పరిసర లోతట్టు ప్రాంతాలనూ అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ రవి కిరణ్, ఎంపీడీవో నీరజ కలిసి లెవెల్ బ్రిడ్జి లనుపర్యటించి పరిస్థితిని సమీకించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిల వ్యవస్థలో ఉన్న ఉన్న ఇండ్ల ప్రజలకు తాత్కాలికంగా ఉండేందుకు స్థానిక ప్రభుత్వ పాఠశాల గదుల్లో మౌలిక వసతుల ఏర్పాటు కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజారామ్, భీమారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, చుక్క తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యం లో ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు స్టేషనరీ, బుక్ పంపిణీ చేశారు.



ఈ కార్య క్రమంలో అధ్యక్షులు తడుక సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి భారతాల నరేందర్, కోశాధికారి నారవేణి విజయ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అల్లె ఆనంద్, అలువాల శంకర్, చలిగంటి వినోద్ కుమార్, శీకారి దత్తు, గంగుల రాజశేఖర్, రుద్ర అజయ్,సొరుపాక రవి, నల్ల శివ, బండ్ల సురేష్, సాయి కృష్ణ, గణేష్, సందీప్, భాను, అరవింద్, రామకృష్ణ, రాము, సత్యం, శేఖర్, శ్రీనివాస్, రాజు, ప్రతాప్, సోహెబ్, మహేష్, రిషి, కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. రూ. 75 లక్షల 8వేల 7వందల విలువగల 75 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ నాయకులు వినోద్, ఫహీమ్, లతోపాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ..


మేడిపల్లి, ప్రభాతవార్త :



"సిపిఎస్ రద్దు కోసం సెప్టెంబర్ ఒకటో తేదీన పింఛను విద్రోహ దినం సందర్భంగా పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోతున్న మహాధర్నాను ఉపాధ్యాయులందరూ హాజరై విజయవంతం చేయాలని సంఘ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగోని మల్లేశ్, వడ్లగట్ల రాజేందర్ కోరారు. మేడిపల్లి మండలం లోని కొండాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ అనేది ఉద్యోగ,ఉపాధ్యాయ పాలిట శాపంగా మారిందని, సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాటం సాగిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దు చేసే ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాలో ఉపాధ్యాయులందరు హాజరై ధర్నాను విజయ వంతం చేయాలని పిఆర్టియు టిఎస్ మేడిపల్లి మండల శాఖ కోరుతున్నా మన్నారు. ఈ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర అసో సియట్ అధ్యక్షులు చంద్ర ప్రకాశ్, రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పడిగేల భాస్కర్, మండల అసోసియేట్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, సత్తార్ ఖలీద్, మనోహర్ ,గోపీనాథ్, మలహాల్ రావు , నర్సయ్య,నరేష్, దయాకర్, అంజయ్య, సదా లక్ష్మి , వేణుగోపాల్, వెంకటేష్, నరేందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు..

## చినుకు పడితే చిత్తడె

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా



కురుస్తున్న వర్షాలకు పట్టణం లోని ఐలపూర్ రోడ్,బ్రహ్మంగారి గుడి వెనుక పోతన భూమయ్య ఫంక్షన్ హాల్ కు మధ్యలో చినుకు పడితే చిత్తడిగా మారుతున్నది. వర్షపు నీరు, మురికినీరు ఇండ్ల ముందు నిల్వ దుర్వాసన తీవ్రమైన దోమలతో కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారని సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరు ఇండ్ల ముందు నిలిచి నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు పందుల బాధ కూడా ఎక్కువ అయ్యిందని, అలాగే దట్టమైన చెట్లు పిచ్చి మొక్కలు మొలిచి పందులకు నివాస యోగ్యంగా మారాయని చీకటి పడితే బయటకు రావడం కష్టంగా మారిందని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకున్న వారు లేరని ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోని నిలిచిన నీరు మళ్లించి, పెరిగిన చెట్లను తీసివేసి తమ ఇబ్బందులు తీర్చాలని, మున్సిపల్ కమిషనర్ దీని పై దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## అకాల వర్షాలకు కూలిన ఇండ్ల సందర్శన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని 19 వార్డులో అకాల వర్షాలకు కూలి పోయిన ఇండ్ల ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తో కలిసి మంగళవారం రోజున సందర్శించారు.. అనం తరం బాధిత కుటుంబాలతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే తక్షణ సహాయాన్ని అందజేసేలా కృషి చేస్తానని, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని కుటుంబానికి భరోస ఇచ్చారు.పట్టణం లోని 2 వార్డ్ హాజీపుర లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క భవన మెట్లను పరిశీలించారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ నీ తక్షణమే చర్యలు తీసుకొని శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క మెట్లను తొలగించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,19 వార్డ్ మాజీ కౌన్సిలర్ నయీం, కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, 2 వ వార్డ్ ఇంచార్జి ముజ్జు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వసీం, అయ్యుబ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ పై సమీక్ష సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాల ల పై అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాల్లో రోడ్లు, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు



శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజల సమస్య లను వెంటనే పరిష్కరించే విధంగా చూసుకోవాలని కోరారు..అయిలపూర్ రోడ్డు పూర్తిగా పాడయిందని రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు..మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కొన్ని చోట్ల నీరు సరిగ్గా రావట్లేదని తెలిపారు. అమృత్ సర్ పనులు ఎక్కడి వరకు వచ్చాయని త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.రానున్న వినాయక చవితి సందర్భంగా పట్టణాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎలక్ట్రిసిటీ డీఈ మధుసూదన్, ఏ.డి లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## ఇబ్రహీంపట్నంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీ వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించుకున్నారు. ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు స్వీట్లు పంచుకొని ఒకరికొకరు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు క్యాతం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పసునూరి సురేందర్, ప్రధాన కార్యదర్శి మద్రిపల్లి మురళి, కోశాధికారి రాఘవేందర్, సభ్యులు రెడ్డవేన అజయ్, ఇస్స పెల్లి నరేష్, శ్రీకాంత్, అక్షయ్, మట్టెల రాజు, దాసరి ప్రకాష్, మహేష్, సల్వాల రాజేష్, క్యాతం వంశీ, మనోజ్, ప్రదీప్ , దీపక్ పాల్గొన్నారు

# ఇరుకుల్లా వీరేశం కు అవార్డు అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**రైతు భరోసా యువ వికాసం ఫోటోలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు**

**ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఇరుకుల్ల వీరేశం**

**ఓదెల,ప్రభాతవార్త:**

ఒక యువకుడిలో సరదాగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ హాబి సొంత నైపుణ్యంతో ప్రొఫెషనల్ గా మారి జీవనాధారంగా నిలిచింది ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని హాబీగా ప్రారంభించి స్వంత నైపుణ్యంతో అనేక సుందర ఛాయాచిత్రాలను సృష్టించి వివిధ ఫోటోగ్రఫీ పోటీలకు పంపించి ఎన్నో అవార్డులను గెలుచుకున్నాడు అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు 2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్)వారు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరపున ఈ పోటీలో ఆన్ లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డులను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు.






ఫోటోగ్రఫీని ప్రాణంగా భావించే వీరేశం, గిరిజనుల అందాలను చిత్రీకరించడానికి అరకులోయ, ఒడిస్సా, వినాయక నిమజ్జనం దృశ్యాల కోసం మహారాష్ట్ర, హిమాలయాల సౌందర్యం ఒడిసి పట్టడానికి జమ్మూకాశ్మీర్ లాంటి వైవిధ్య భరితమైన ఎన్నో ప్రాంతాలను సొంత డబ్బులు వెచ్చించి అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పర్యటించారు. అక్కడి అందాలను తన కెమెరాల్లో బంధించి ఎన్నో విలువైన ఛాయాచిత్రాలను ఆవిష్కరించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృతీయ బహుమతి తోపాటు కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించగా అందులో రాజీవ్ యువ వికాసం ఫోటోకు తృథియ బహుమతి రైతు భరోసా ఫోటోలు ఎంపిక చేశారు ఈ బహుమతిని మంగళవారం హైదరాబాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హోటల్ లో సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం.. సునిశిత దృష్టితో ప్రకృతి అందాలు, గిరిజన జీవితాలు, సంస్కృతి సంప్రదాయాలు పరిశీలించి తన కెమెరాలతో బంధించి చూపర్లను సమ్మోహిత పరుస్తున్నాడు.అతని ప్రతిభకు లభిస్తున్న పురస్కారాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆగస్టు 22న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 22న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ సంస్థలో 120 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, 40 ఫార్మసిస్ట్, 20 కష్టం సేల్స్ అసోసియేట్, 30 స్టాక్ పిక్కింగ్ ప్యాకింగ్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 30 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# కాబోయే చైర్మన్ చీకట్ల మొండన్న కు, డైరెక్టర్లకు ఘన సన్మానం

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో రంగుల దుకాణం దగ్గర కుమ్మరి (శాలివాహన) సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం కు కాబోయే చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్లు నాగపురి రవి ,తీర్థాల రాజారాం కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమానికి కుమ్మరి (శాలివాహన) సంఘం అధ్యక్షులు ఇందుర్తి శ్రీనివాస్ , ఇందుర్తి కనకయ్య ,దొమ్మటి స్వామి ,దొమ్మటి శ్రీనివాస్, ఇందుర్తి కుమార్ , రాజమల్లు, ఇందుర్తి పోచాలు ,దొమ్మటి రమేష్ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలపై ముఖ్య అధికారులతో సమావేశం

**ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అధికారులు చూడాలి**

**కార్పొరేట్ రక్షణ జిఎం చింతల శ్రీనివాస్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

సెప్టెంబర్ 10, 11న సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీలోని రెస్క్యూ స్టేషన్‌లో నిర్వహించనున్న 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణపై జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కార్పొరేట్ రక్షణ జిఎం చింతల శ్రీనివాస్ మంగళవారం ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం బి.వెంకటయ్య, జిఎం ఎఎల్‌పి కె.నాగేశ్వర రావు, జిఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.మధుసూదన్ పాల్గొని మైన్స్ రెస్క్యూ పోటీల ఏర్పాట్లపై వర్క్ అలకేషన్‌ను తెలియజేశారు. ఈ పోటీల్లో సింగరేణి వ్యాప్తంగా 8 టీంలు పాల్గొంటాయని, ఆర్జీ1 ఒక టం, ఆర్జీ2, 3, ఎఎల్‌పి కలిసి ఒక టీం, శ్రీరాంపూర్ ఒక టీం, బెల్లంపల్లి, మందమర్రి కలిపి ఒక టీం, భూపాలపల్లి ఒక టీం, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు కలిపి ఒక టీంగా పాల్గొంటాయని, అలాగే సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన రెండు మహిళా టీంలు ఇందులో పాల్గొననున్నారని తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేసి 2 పురుషుల టీంలు, ఒక మహిళా టీంను



నవంబర్‌లో నాగ్‌పూర్‌లో జరిగే జాతీయ స్థాయి రెస్క్యూ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో పోటీలకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశములో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం నిమ్ హుస్సైనీ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఎస్ఇ పర్చేజ్ పండరినాద్, డివైపిఎం వేణుగోపాల్, పర్యావరణ అధికారి వేణు కుమార్, ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**ఓదెల, ప్రభాతవార్త:**




ఓదెల మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, పెరిక సంఘం అధ్యక్షులు కానిగంటి ఎర్ర శంకరయ్య, తీర్థాల వీరయ్య, పోలోజు రమేష్ ,మార్కర్ రవి, అజ్జు, ఎర్ర మల్లయ్య, నందన్న, రామచంద్రం ,శంకరయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 50 రాయితీ పై వ్యవసాయ పనిముట్లు

**ఏవో భాస్కర్**

**ఓదెల ,ప్రభాతవార్త:**



వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎంఏఎం) లో భాగంగా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయి అని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్ , రోటావేటర్, స్ట్రా బేలర్, కేజు వీల్స్, పవర్ టిల్లర్స్ , పవర్ వీడర్, బండ్ ఫార్మర్, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్, బ్రష్ కట్టర్ లాంటి వ్యవసాయ పనిముట్లు చిన్న , సన్నకారు, ఎస్సీ, ఎస్టీ,మహిళా రైతులకు 50 రాయితీ పై అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. అవసరం ఉన్నా రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ట్రాక్టర్ తో నడిచే పనిముట్ల కి ట్రాక్టర్ ఆర్ సి, కూడిన దరఖాస్తు ఫారం తో వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని సూచించారు. చిన్న, సన్నకారు, ఎస్సీ ,ఎస్టీ , మహిళా రైతులకు, గతం లో వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా లబ్ది పొందనీ రైతులకు ప్రాధాన్యత ఇస్తామని దరఖాస్తుకు చివరి తేదీ 23 ఆగస్టు 2025 వరకు పనిముట్లు కావలసినవారు సంబంధిత పత్రా లతో దరఖాస్తు చేసుకోవాలని ఏవో భాస్కర్ తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**



ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రోజున ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కూన సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది , నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అని అన్నారు.మండల ఫోటో,వీడియో గ్రాఫర్లు కస్టమర్లకు నూతన టెక్నాలజీ తో కూడిన సర్వీస్ ను అందిస్తూ మీయొక్క వ్యాపారాన్ని పెంచుకోవాలని వారు కోరారు అలాగే ఇంతవరకు మండల యూనియన్,కుటుంబ భరోసా లో చేరనివారు ఉంటే తొందరగా చేరాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచికట్ల కనకయ్య,బరిగెల సదానందం, పెనుకుల సురేష్,మ్యాదర అనిల్ కుమార్,మల్యాల వెంకటేష్,మెరుగు శ్రీనివాస్,మొర పద్మనాభం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త;**



ఈ నెల 16, 17, 18 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా బోధన్ సమీపంలోని ఇందురాయపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ టోర్నమెంట్‌లో ఐడియల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు విజయ్ సింగ్, నీతు కౌర్ సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో వీరు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల చైర్మన్ డాక్టర్ మొహమ్మద్ ముస్తాక్ అలీ, అకాడమిక్ డైరెక్టర్ షేక్ అఫ్సానా, ప్రిన్సిపాల్ ఎం. కొండల రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జి తబ్రిజ్ ఖాన్ తదితరులున్నారు.

# యూరియా వచ్చింది తక్కువే

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.**

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :** పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వానా కాలం పంటల సాగుకు సరిపడా రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయకపోవడంతో కొరత ఏర్పడింది. దీంతో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలంలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివ రకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి వచ్చింది. అంటే నిర్ణీత కోటాలో సగం యూరియా మాత్రమే రాష్ట్రానికి చేరింది. దీంతో రైతులకు సరిపడా యూరియా అందడంలేదు.రాష్ట్ర అవసరాలు, కేటాయింపులకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర



రావు కేంద్రానికి పలుమార్లు లేఖలు రాశారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేంద్ర మంత్రి జేపీ నడ్డా కు విజ్ఞప్తి చేశారు. కానీ, కేంద్రం నుంచి ఆశించిన మేరకు యూరియా రావడంలేదు అని తెలిపారూ. సరిపడ యూరియా పంపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ సర్కార్,కోట మహేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## గోదావరిని పరిశీలించిన ఆర్డీవో

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గోదావరివరద ప్రవాహక ప్రాంతలైన వాల్గొండ గ్రామములో రెవెన్యూ డివిజనల్ అధికారి, మెట్ పల్లి గారు పర్యటించి వరద ప్రవాహం వల్ల వరద ఇళ్లలోకి నీరు వచ్చే గ్రామస్తులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు అలాగే వరద ప్రవాహం ఎక్కవయినట్లయితే ముంపు బాధితులను వాల్గొండ స్కూల్ నందు పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలుపుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఇట్టి కార్యక్రమములో తహశీల్దార్, ఎంపిడిఓ, గిర్దవార్ మరియు పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమతి ఉన్న ఇసుక రవాణా అడ్డుకుంటే చర్యలు

**సిఐ అనిల్ కుమార్.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతితో ఇసుక రవాణా చేసే వాహనాలను అడ్డుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు.మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో రెవెన్యూ,పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్తులకు అవగాహన గ్రామసభ నిర్వహించబడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ నీత,సిఐ అనిల్ కుమార్,ఎస్.ఐ కిరణ్ కుమార్,ఆర్ ఐ ఉమేష్ లు హాజరయ్యారు.ఈసందర్భంగా తహసీల్దార్ నీత మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అనుమతితో.. కథలాపూర్ మండలంలో నిర్మిస్తున్న సూరమ్మ ప్రాజెక్టు కోసం ఆత్మకూర్ గ్రామ పెద్ద వాగు నుండి ఇసుకను తర లించడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక రవాణాను ఎవరైనా అడ్డుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..ఇటీవల మెట్పల్లి మార్కెట్ యార్డ్ లో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనలో మంటలు చెలరేగకుండా ఆర్పడానికి.. ఆత్మకూర్ గ్రామం నుండి ఇసుక తరలించగా..అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని అడ్డుకున్న గ్రామానికి చెందినా కొంత మంది వ్యక్తులపై అక్రమంగా కేసు నమోదు చేసారని,అసత్య అని ఆరోపణలు వస్తున్న క్రమంలో ప్రజలకు అవగహన కల్పించామని తెలిపారు.అలాగే గ్రామంలో ఇసుక ట్రాక్టర్ లని అడ్డుకున్నదుకు కాకుండా, అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని కొంత మంది కులం పేరు తో దూషించ్చినదుకు మాత్రమే కేసు నమోదు చేసినట్లు ప్రజలకి వాస్తవ



విషయం తెలియచేయడం జరిగిందని తెలిపారు.గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ కుల,మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని,అలాగే ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు.అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని వారు కోరారు.కుల దూషణ ఘటనపై కేసు నమోదు..మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి,సురేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శోభ అనే వ్యక్తులు,అదే గ్రామానికి చెందిన విడిసి ఛైర్మన్ పుర్రె రమేష్ ను కులం పేరుతో దూషించిన విషయంపై నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఈకేసును మెట్‌పల్లి డి.ఎస్.పి. రాములు దర్యాప్తు చేస్తున్నట్లు, ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉందని,నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ తెలిపారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ను సన్మానించిన బిజెపి శ్రేణులు.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



జనతా పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి వడ్డేపల్లి శ్రీనివాస్ ను భారతీయ జనతా పార్టీ మెట్పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వారినివాసంలో ఘనంగా సన్మా నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి లు సుంకేటి విజయ్, కుడుకల రఘు, ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య, జెట్టి రూపేష్,పట్టణ కార్యదర్శులు బొడ్ల ఆనంద్, కాదాసు శ్రీనివాస్, గుంటుక హనుమాన్లు, భోగ దత్తు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు నూనె కాంతి కిరణ్ పాల్గొన్నారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపట్నం పాఠశాలలో మండలస్థాయి ఎఫ్.ఎల్.ఎన్ బోధనాభ్యసన సామాగ్రి మేళాను మండల విద్యాధికారి బండారి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ప్రదర్శనలో 81 బోధన అభ్యసన సామాగ్రి ని మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు ప్రదర్శించారు. ప్రదర్శనలో మండల విద్యాధికారి మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞానాన్ని సమర్థవంతంగా, అర్థవంతంగా అభివృద్ధి చేయడానికి, ఆచరణాత్మకంగా అభ్యాసాన్ని ఆసక్తికరంగా చేస్తూ, భాషా సామర్థ్యాలను గణిత సామర్థ్యాలను పెంచేదిగా ఉండేలా, విద్యార్థులు స్వీయ అనుభవం చేస్తూ, స్వతహాగ తాకుతూ, క్రీడా పద్ధతికి అనువుగా ఉండేలా బోధనా అభ్యసన సామాగ్రి ఉందన్నారు. ఉపాధ్యాయులు ఎంతో సృజనాత్మకతతో విద్యార్థులలో ఆలోచన రేకెత్తించే విధంగా పరికరాలు తయారు చేశారని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా కోదండపాణి, నాగరాజ, కవిత, స్కూల్ అసిస్టెంట్లు వ్యవహరించారు. మొత్తంగా 81 టీఎల్ఎంలు ప్రదర్శించగా అందులో నుంచి 10 ఉత్తమ టీఎల్ఎంలను జిల్లాకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయుల్ని ఎంఈఓ మధు అభినందించారు . ఆలాగే జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది కార్తీక్, అశోక్ ,విజయ్, సిఆర్పిలు రవీందర్, రాజేందర్, శివరాం, పాఠశాల నుంచి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్య నమస్కారాల యువకుడికి ఘన సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రపంచంలోనే అతి ఎత్తైన పర్వతాలపై సూర్య నమస్కారాలు చేస్తూ, భారతదేశ కీర్తి పతాకాన్ని విశ్వ వ్యాప్తం చేస్తున్న మరిపెల్లి ప్రవీణ్ అనే యువకుడిని మండలంలోని వెల్లుల్ల గ్రామంలో మంగళవారం గీత కార్మిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ప్రవీణ్ స్వగ్రామమైన వెల్లుల్లలో ఆయన సొంత ఖర్చులతో నెలకొల్పిన ప్రయోగ్ ఇల్లు కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి,మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు.మారుమూల ప్రాంతంలో జన్మించిన ప్రవీణ్ యోగ విద్యలో ప్రావీణ్యం సాధించి,ఎత్తైన పర్వతాలపై 108 సూర్య నమస్కారాలు చేస్తూ ఎన్నో జాతీయ,అంతర్జాతీయ అవార్డులను సాధించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఆయన చేస్తున్న సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామాగౌడ్,జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చేపూరి కాషా గౌడ్, జుంగుల మారుతి గౌడ్,కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఆర్డిఓ శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** నది పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎర్దండి గ్రామ నది తీర ప్రాంతాన్ని ఆర్డీవో శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. భారీ వర్షాల దృష్ట్యా ఎస్సారెస్పీ గేట్లు తెరిచి నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డిఓ సూచించారు. పశువులు మేపడానికి నది తీర ప్రాంతాల వైపు వెళ్ళవద్దని. అంతేకాకుండా చేపలు పట్టేవారు వెళ్ళవద్దని మైక్ లో చాటింపు చేయమని కార్యదర్శి చూపించారు. నది ప్రవాహం ఎక్కువైతే గోదావరి నది తీర ప్రాంతంలో ఉన్న ఇండ్లను కాలీ చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉండాలని సూచించారు. లేదా వారి సమీప బంధువుల ఇంటిలోనైనా ఉండాలని కోరారు. ఆయన వెంట తహసిల్దార్ వరప్రసాద్, ఆర్ఐ రమేష్, కార్యదర్శి ప్రసాద్, కారోబార్ రతన్, గంగాధర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలురైతులు ఆందోళన చెందవద్దు

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త:

పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని



ఆదేశించారు. రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపెల్లి, తాలల్లపల్లె, గొల్లపల్లె, రేపాక, రహీంఖాన్ పేట గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమములో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మలుగారి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, సాధుల్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు



సిరిసిల్ల బ్యూరో,,ప్రభాతవార్త

యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.

## మండల స్థాయి టి ఎల్ ఎం మేళా

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో మంగళవారం మండ ల స్థాయి టి ఎల్ ఎం మేళా నిర్వహించి నట్లు విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు .మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి తహసీల్దార్ ఫారూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేళాలో 28 ప్రాథమిక పాఠశాలలు,4 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తాము తయారుచేసిన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఫారూఖ్,గాలిపెల్లి, పెద్దలింగాపూర్, ఇల్లంతకుంట ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పావని, తిరుపతి, రమణారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల సమాఖ్య సేవలు ఆదర్శనీయం

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 19,ప్రభాతవార్త

మండల ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు ఆదర్శనీయమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డును ఈ నెల 14వ తేదీన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ నుంచి డీఆర్డీఓ, ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ, క్రమం తప్పకుండా మీటింగ్ల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంపై అభినందించారు. ఆదర్శ మండల సమాఖ్య ను ఆదర్శంగా తీసుకుని మిగతా సంఘాలు సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అవార్డు తీసుకున్న డీఆర్డీఓ, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి డాగురే అని అన్నారు. ఆయన చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్రాల మోహన్, మఠం తిరుపతి, పిట్టల యాదగిరి, ఎంర్ర రాజు, మ్యాక శ్రీధర్, సార్గు వంశీ పాల్గొన్నారు.

## ఎగువ మానేరు పరవళ్ళు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు మంగళవారము పరవళ్లు తొక్కుతుంది. ప్రాజెక్టుకు ప్రాణాధారమైన సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడెల్లి, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగులు ఉప్పొంగి ప్రవహించి తద్వారా వస్తున్న వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి మత్తడి దూకుతుంది. 31 ఫీట్ల ఎత్తున ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. ప్రాజెక్టు పరిసరాల్లో సందర్శకులు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడుండి ఎప్పటికప్పుడు వరద దాటిని స్తున్నారు. ప్రాజెక్ట్ వైపు సందర్శకులు వెళ్లకుండా పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. సిద్దిపేట కామారెడ్డికి ప్రధాన రహదారి అయిన లింగన్నపేట రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతికి వాగు అవతల ఉన్న గ్రామాల ప్రజల రాకపోకలు మండల కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి. మండల కేంద్రం మీదుగా సిద్దిపేట కామారెడ్డి వెళ్లే బస్సులు, ఇతరత వాహనాలు చుట్టూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొని ఉంది. వాగు వైపు ఎవరు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వరద ఉధృతిని రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారు.




## బిజెపి వైఖరి మార్చుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణలో యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ బిజెపి వైఖరిని మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యండి హమీద్ డిమాండ్ చేశారు. మంగళవారం గంభీరావుపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రైతుల పట్ల అక్కసుతో వ్యవహరిస్తోందని, రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్, రైల్వే లైన్లు, ఎరువుల సరఫరాలో నిర్లక్ష ్యం వహిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని రైతులకు సరిపడే యూరియా సరఫరా చేయాలని, లేనిపక్షంలో బిజెపి ఎంపీలు, ముఖ్యంగా బండి సంజయ్, కిషన్ రెడ్డి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి రూ. ఆరు వేలు అందిస్తుండగా, కేంద్రం రైతులను విస్మరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా కొరత తీర్చని పక్షంలో బిజెపి నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ కోటలింగం, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు లక్కం నాంపల్లి, సోషల్ మీడియా శంకర్, బీసీ యువ నాయకుడు దేశెట్టి రాజశేఖర్ లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముస్తఫనగర్ లో వైద్య శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా గంభీరావుపేట మండలం ముస్తఫనగర్ గ్రామంలో మంగ ళవారం వైద్య శిబిరం నిర్వహించారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరిం చారు. గ్రా మంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సి హెచ్ ఓ. రమేష్ హెల్త్ సూపర్వైజర్ సీతామాలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ జ్యోతి మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ ఆశా వర్కర్ స్వప్న నాయకులు కూడెల్లి నవీన్ బండ నాగకృష్ణలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్పు ఫీజు రీయింబర్స్ మెంట్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షులుగా ఉన్న నేటి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక విద్యార్థులను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కరోనా సమయంలో కూడా విద్యార్థులకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థులకు సంబంధించి స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేశారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు పాప గారి వివంత గౌడ్, హర్షవర్ధన్ గౌడ్, అక్షయ్, నారాయణ గౌడ్, సతీష్, ధనుష్, శ్రీకాంత్, విష్ణు భాస్కర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం నుంచి పోరాట పథంలో

**యువతకు ఆదర్శంగా సమాజ సేవలో ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్**




కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పేదింటి బిడ్డ బింగి మనోజ్ కుమార్ తన చిన్ననాటి నుండే కష్టాలు, పేదరికం, అవమానాలు ఎదుర్కొన్నా కూడా వెనక్కి తగ్గకుండా ప్రజాసేవ అనే లక్ష్యాన్ని ముందుంచుకుని నేటికీ సమాజ సమస్యలపై అహర్నిశలు పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. చిన్నప్పటి నుండే బీడీ కార్మికుడిగా, పాన్ షాప్, బట్టల షాపులో పనిచేసి కుటుంబాన్ని నిలబెట్టిన మనోజ్, తర్వాత డ్యాన్స్ కోచింగ్, టీవీ షోలలో కూడా తన ప్రతిభను చూపించారు. కానీ తన అసలు తపన మాత్రం సమాజ సేవే.. 2006లో వార్డు మెంబర్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడినా వెనక్కి తగ్గలేదు. 2008లో ఎన్ఎస్‌యూఐలో సంయుక్త కార్యదర్శిగా, అనంతరం ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ ఇంచార్జిగా పనిచేస్తూ అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రశంసలు అందుకున్నారు. 2010లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ఎన్నికై జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. యువజన కాంగ్రెస్‌లో కూడా కీలక బాధ్యతలు చేపట్టి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఆమరణ దీక్ష చేశారు. రాజకీయాల్లో అనేక సార్లు వెన్నుపోటు, ఆర్థిక నష్టాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పరాజయాలు చవిచూసినా, "ఓటమి అంటే ఆగిపోవడం కాదు.. మరోసారి ప్రయత్నించడం" అనే ధృఢసంకల్పంతో ముందుకు సాగారు. నమ్మిన వాళ్ల మోసం, ఆర్థిక కష్టాలు, అవమానాలు ఎదురైనా నిలబడి "సమాజమే తన బలం" అని నిరూపించారు. సేవా కార్యక్రమాలు: ఆవర్ జగన్మాత శంకర్ మల్లన్న హ్యూమన్ నెట్‌వర్క్ అనే ట్రస్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పేదవారికి సాయం అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో నిత్యావసరాలు పంపిణీ, రక్తదానం, ఆరోగ్య సహాయం, పేద విద్యార్థుల చదువుకు మద్దతు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేస్తూ కూడు–గూడు–నీడ కోసం నిరంతర పోరాటం చేస్తున్నారు. కొడిమ్యాల అభివృద్ధి కోసం తపన: జూనియర్ కళాశాల, డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్, ఐటీఐ, మోడల్ స్కూల్, హాస్పిటల్, అంబులెన్స్, రవాణా సౌకర్యం వంటి మౌలిక వసతుల కోసం అనేక పోరాటాలు చేశారు. పేదవారి ఇళ్లు, మహిళలకు చిన్న స్థాయి పరిశ్రమలు, యువతకు ఉద్యోగ శిక్షణ, బీసీ, ఎస్సీ హాస్టళ్ల స్థాపన అవసరమని నిరంతరం డిమాండ్ చేస్తున్నారు. తన ఆవేశం – తన అంకితభావం:అప్పు ఉంటే నేను కడతాను, ఆస్తి ఉంటే పంచుతాను. కానీ సమాజంలో మార్పు రావాలి, ప్రజలలో చైతన్యం నింపాలి" అని మనోజ్ చెబుతారు. "పేదవాడిగా పుట్టచ్చు కానీ పేదవాడిగా చావకూడదు. 1000 సార్లు ఓడినా ఇంకోసారి ప్రయత్నిస్తే గెలుపు మనదే" అని ఆయన తపనగా నమ్ముతారు. యువతకు సందేశం: యువత పర్యావరణ పరిరక్షణ కోసం నడుము బిగించాలి. హత్యలు, పరువు హత్యలు ఆపాలి. యువత మత్తు, బెట్టింగ్‌కు బానిసలు కాకూడదు. పేదరికం వల్ల విద్య దూరం కావద్దు ఆకలి, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు ఆగాలి. ప్రజల పక్కన నిలబడి ప్రతి కష్టాన్ని తట్టుకుని ముందుకు సాగుతున్న మనోజ్ కుమార్, "సామాజిక కార్యకర్త అంటే పదవి కాదు, బాధ్యత" అని చూపిస్తున్నారు.



జగిత్యాల వార్త

## రిజిస్ట్రేషన్లో పోషణ కింద రాయించాలి

**సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వయోవృద్ధులైన తల్లిదండ్రులు తమ ఆస్తులకు సంబంధించిన విషయాల్లో తమ పిల్లలకు గిఫ్ట్ డీడ్ తదితర రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు దస్తావేజుల్లో పోషణ కింద అని రాయిస్తే మంచిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ సూచించారు. ఆయన మంగళవారం సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తల్లిదండ్రులను మాయ మాటలతో మోసపుచ్చి వారి పట్టా భూములను పిల్లలు తమ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించుకొని ఆ తర్వాత వారి పోషణ చూసుకోవడం లేదనే ఫిర్యాదులు తమ సంఘానికి, జిల్లా కలెక్టర్లకు, ఆర్డీవోలకు వస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఆస్తులకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు లో నీవు నా పోషణ, సంరక్షణ తదితర బాధ్యతల పట్ల శ్రద్ధ వహించగలవని ఆశిస్తు...అలా చేయని పక్షంలో నా ఆస్తిని ఎప్పుడైనా తిరిగి తీసుకోగలను అనే షరతుతో రాయిస్తే మంచిదని హరి ఆశోక్ కుమార్ వయోవృద్ధులైన తల్లిదండ్రుల సమాచారం కోసం సూచించారు.

## ఇంటి ఇంటా శ్రీ లలిత సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం అరవిందనగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి అద్వర్యంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు26 రోజు నేరెళ్ల సత్యనారాయణ, రాజమణి, స్వరాజ్ కృష్ణ, శృతి, గార్ల ధర్మ శాస్త అకాడమీలో వైభవంగా, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం, ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఘనంగా జరిగిందని, యశోద మురళీ కృష్ణ సౌండ్ సిస్టమ్ కు అనుకూలంగా స్వరాజ్ కృష్ణ తన ప్యాడ్ పై సప్త స్వరాలు పలికిస్తుంటే, గాయకులు తమ గంధర్వ ఘాణంతో, భజనలు చెప్పారని, సామాజిక కార్యకర్త తవు టు రామచంద్రం తెలిపారు. భక్తులు, మాతలు భజన పరులు, బందు మిత్రులు, పాల్గొన్నారు. అతిథులందరికీ చక్కని అల్పాహారం ఏర్పాటు చేశారని, గాయకులు వినసొంపైన భజన లు చెప్పారని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈనాటి కార్యక్రమంలో, ముఖ్య కార్యక్రమ నిర్వాహకులు, గుడికందుల శ్రీనివాసు, బోనగిరి శ్రీనివాస్ ఆలయ కార్యవర్గ సభ్యులు, భక్తులు, మాతలు, పాల్గొన్నారు.

## రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

**తొలగించిన పోలీసులు**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ చలిగల్ నిజామాబాద్ రహదారిపై భారీ వర్షాలు ఈదురుగాలుల మూలాన రోడ్డుకు ఆనుకొని ఉన్న భారీ వృక్షం నేలకొరిగి రోడ్డుపై పడడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడడం తో సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తమ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు కు అడ్డంగా ఉన్న భారీ వృక్షాన్ని జేసిబి సహాయం తో రోడ్డు పై నుండి ప్రక్కకు తొలగించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు అనంతరం వాహన రాకపోకలను పునరుద్ధరించారు

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లికి పూజలు నిర్వహించిన డిఎస్పి రఘుచందర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ లోక మాత పోచమ్మ తల్లి దేవాలయ లో జగిత్యాల డీఎస్పీ దుర్శెట్టి రఘు చందర్ మంగళవారం అమ్మవారుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం 63వ వార్షికోత్సవం ఈనెల 20 బుధవారం నుండి 23 శనివారం వరకు జరుగు ఉత్సవ ప్రచార రథం ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, గాజోజి రాజగోపాల్ చారి , రాఘవ చారి, జనగామ గంగాధర్, అయిలా చంద్ర ప్రకాశ్, మునిధర్ ,వడ్లురి హరికృష్ణ, సత్యజిత్ , ప్రవీణ్, ఆలయ పూజారి భద్రయ్య పాల్గొన్నారు

## ఎంపీ వంశీకృష్ణకు అభినందనలు

**జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మల్లించడంతో రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిరసన తెలుపడాన్ని రైతులతో పాటు. జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అభినందించారు. మంగళవారం కిషన్ రెడ్డి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వడమే కాకుండా పార్లమెంట్ ముందు ఎంపీ వంశీకృష్ణ నిరసన తెలుపడంరైతాంగం పట్ల అయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగినంత యూరియాను అందించాలని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతుల కోసం పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వాన్ని నీలదీసిన ఎంపీ వంశీకృష్ణ ను రైతులు అభినందిస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువకుడైనా ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి భీమా చెక్కు అందజేత

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన సుంకె సత్తవ్వ గతంలో అనారోగ్యంతో మరణించగా మండలంలోని యూనియన్ బ్యాంకులో ఆమె పేరిట సంవత్సరానికి 436 రూపాయల బీమా చేసుకున్నందున మరణానంతరం అట్టి బీమా వర్తించి మృతురాలుకి రెండు లక్షల రూపాయల చెక్కు మంజూరు కాగా మంగళవారం రోజున యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా నామినీగా ఉన్న సత్తవ్వ కుమారుడు సుంకె నరేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆర్డీవో గజానన్, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్ కుమార్, గోల్డ్ అప్రైజర్ ముమ్మాడి స్వామి, బిసి పాయింట్ ప్రమోద్ రావు, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## రోడ్ల వాగుపై షెటర్లు బిగించాలి ప్రాజెక్టు 90 శాతం పూర్తి

**షట్టర్ లు బిగించక పోవడంతో నీరు వృధాగా పోతుంది ఎమ్మెల్సీ ఎల్ రమ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:..

రోళ్ల వాగు ప్రాజెక్టు 90 శాతం పూర్తీ అయినా ఇప్పటికి షెట్టర్ బిగచకపోవడంతో నీరు వృధా అవుతుందని ఎమ్మెల్సీ ఎల్ రమణ..పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ గతంలో శాసన మండలి సభలో రోళ్లవాగు ప్రాజెక్టు90 శాతం పూర్తయినప్పటినుండి షెటర్స్ బిగించకపోవడంలో ఆలస్యం వహించడం సరికాదని వెంటనే షట్టర్లు బిగించి నీరు వృధా కాకుండా రైతన్నలను ఆదుకునే విధంగా రైతులకు సాగినీరు అంది పంటలు పండించుకునే విధంగా చూడాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ నాడు శాసన మండలి సభలో ప్రభుత్వాన్ని కోరారు .అయినా ఇప్పటివరకు రోళ్ళవాగు ప్రాజెక్టు కు షట్టర్లు బిగించకపోవడంలో ప్రభుత్వం నిరక్ష్య వైఖరితో రైతులకు ఉపయోగపడే నీరు వృధా కావడం చాలా బాధాకరమని ఎమ్మెల్సీ ఎల్ రమణ తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి : కలెక్టర్ పమేలా సత్పతి

● ప్రభుత్వం సరఫరా చేసే మందులపై అవగాహన కల్పించాలి.

● ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి.

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు.గంగాధర పిహెచ్సి లో 28 ప్రసవాలు జరగడంపట్ల అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేస్తూనే రెండవ స్క్రీనింగ్ ప్రారంభిం చాలని ఆదేశించారు.చాలా మంది మహిళలు రెండవ సారి ఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛం దంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. చాలామంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేటుగా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక కేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏ.ఎన్.ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు.బిపి,షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్.ఎం.పి సర్వే సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని టీబి నిర్మూలన అధికారి ని ఆదేశించారు. టీబీ వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్ష కు పంపాలని పిహెచ్సి వైద్యులను ఆదేశించారు. వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిన మెహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, పిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 186 వ ప్రపంచ ఫొటో గ్రాఫర్స్ దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు. పెద్దపల్లి మండలం కార్యవర్గ ప్రమాణ స్వీకారం జిల్లా కేంద్రంలలోని నందన గార్డెన్ ఘనంగా జరిగింది. పెద్దపల్లి అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాస్, కోశాధికారి ఇరుగురాళ్ల శ్రీధర్, న్యాయ సలహాదారులు బొంకూరి బాబ్జి, ఉపాధ్యక్షులు పెద్దపల్లి లక్ష్మణ్, తూర్పాటి శ్రీనివాస్, పుట్ట సతీష్, దాసరి తిరుపతి, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం భాగంగా కేక్ కట్ చేశారు. జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, పెద్దపల్లి సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి జగన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్, గౌరవ సలదారులు మైదం కొమురయ్య తదితరులున్నారు. అనంతరం సీనియర్ ఫోటో గ్రాఫర్లను సన్మానించారు.

# విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించేలా కృషి చేయాలి : కలెక్టర్ పమేలా సత్పతి

బుధవారం బోధన కు ప్రాధాన్యం ఇవ్వాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంగ్లీషులో పట్టు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఇంగ్లీషులో రాణించేందుకు తీసుకుంటున్న చర్యలను వేదికపై వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆంగ్లంలో రాణిం



చేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు. స్పెల్ బి, హ్యాండ్ రైటింగ్, బుక్ రివ్యూ, సందేశాత్మక సినిమా రివ్యూ రాయించడం వంటివి అమలు చేయాలని తెలిపారు. బుధవారం బోధనలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో లిటరల్లీ ల్యాంటన్ లాంగ్వేజ్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు ఇంగ్లీష్, హిందీ, తెలుగు తదితర లాంగ్వేజీలలో పట్టు



సాధిస్తారని తెలిపారు. ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపకరిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరు ఇంగ్లీషులో రాణించేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం లోనూ విద్యార్థులు నేర్చుకున్న ఇంగ్లీష్ అంశాలను విద్యార్థుల ద్వారానే తెలియజేయాలని సూచించారు. పిల్లలతో ప్రతిరోజు ఒక పేజీ రాయించడం, రెండు పేజీలు చదివించడం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా.... మరి నడిచేది ఎలా?

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం లోని సీతారాంపూర్ గ్రామ రైతులు తమ వ్యవసాయ పొలాలు వైపు వెళ్లాలంటే దారి అధ్వాన్నంగా మారిందని, వర్షం పడితే దారి కాస్త బురద మయం అవుతుందని, నడిచి వెళ్ళాలంటే సాధ్య పడటం లేదని అంటున్నారు.ఒకవేళ వాహనాల ద్వారా వెళ్లాలంటే అదుపు తప్పి బురద లో జారిపడి గాయాలు అవుతున్నాయని అంటున్నారు. నిత్యం పొలం దగ్గరికి వెళ్లాలంటే నరకం చూస్తున్నామని, ఈ రోడ్డు మరామ్మత్తు పై గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు బాగుచేయిచాలని సీతారాంపూర్ గ్రామస్థులు ప్రభాత వార్త ద్వారా కోరుతున్నారు.గతం లో ఇదే రోడ్డుపై మొరం పోయించి లక్షలాది రూపాయలు ఖర్చు చేసినప్పటికి నేడు ఎటువంటి ఫలితం కూడా కనిపించడం లేదని, ఏదో మొక్కుబడి గా చేసి చేతులు దులుపుకున్నారని అంటున్నారు.

# వేగురుపల్లి వాసి మానస కీ డాక్టరేట్

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన స్కందకాశి మానస రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.సరసిజా పర్యవేక్షణలో "గ్రీన్ సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటీరోసైక్లిక్ లైబ్రరీ అండ్ థెయర్ ఏంటి మైక్రోబియల్ ఆక్టివిటీ "అనే అంశంపై పరిశోధన చేశారు. కాగా ఈనెల 14 విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.బి.సురేష్ కుమార్ మానసకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈసందర్భంగా మానసకు గ్రామస్తులు,బంధువులు శుభాకాం క్షలు తెలుపుతూ అభినందించారు.

# కరీంనగర్ వార్త

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎస్ టి యు డిమాండ్

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్ర చారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీర్ఘకాలికంగా మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్, సరెండర్ లీవ్, టి ఎస్ జి ఎల్ ఐ బకాయిలు, పెన్షనరీబెనిఫిట్స్ తదితరాలకు సంబంధించి కోట్లాది రూపాయల బిల్లులు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం తిమ్మాపూర్ మండలంలో ఎస్టీయూ సంఘ సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించి ఉపాధ్యాయుల నుండి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మెరుగైన పిఆర్సి ని అమలు పర చాలని పెండింగ్ లో ఉన్నటువంటి నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కందుకూరి వివేకానంద చారి, మండల ,జిల్లా బాధ్యులు ఎండి రసూల్, రవీందర్, చంద్రశేఖర్, దాసరి సుభాష్, జగదీశ్వర్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల వేధింపులు తో హమాలీ మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



అవసరం కోసం తీసుకున్న డబ్బులు వడ్డీతో సహా చెల్లించినప్పటికీ ఇంకా చెల్లించాలంటూ వడ్డీ వ్యాపారి వేదించడంతో బాధితుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తంగెళ్ల శ్రీనివాస్( 44 )అవసరాల నిమిత్తం తన గ్రామానికే చెందిన చింతపండు నాగరాజు వద్ద 4 లక్షలు అప్పుగా తీసుకొని, పలు దఫాలుగా పదిహేను లక్షలు చెల్లించాడు. నాగరాజు మరో ఇరవై ఏడూ లక్షల అరవై వేలు కట్టితేనే బాకీ మొత్తం ముట్టుతుందని వకీల్ ద్వారా నోటీసు లు పంపిస్తూ వేధింపుల కు గురి చేశాడు. తన వద్ద డబ్బులు లేవని శ్రీనివాస్ మొరపెట్టు కోగా తన పేరున గల భూమిని రిజిస్ట్రేషన్ చేయమని నాగరాజు, బట్టు రాజేందర్ అనునతడి తో కలిసి శ్రీనివాస్ ని తీవ్ర వేధింపులకు గురిచేశారు. అట్టి వేధింపులు భరించలేక శ్రీనివాస్ తీవ్ర మనస్థాపానికి గురై సోమవారం రాత్రి పది గంటలకు ఇంటినుండి ఫోన్ తీసుకొని బయటకు వచ్చి ఇంటి వెనుకల గల మామిడి చెట్టుకు ప్లాస్టిక్ త్రాడు తో ఉరి చేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు

## మోడల్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో చదువుచున్న విద్యార్థులు అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రతిభ చూపి స్కూల్ కు చక్కటి పేరు తెస్తున్నారు. మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుచున్న లంబాడిపల్లి గ్రామ విద్యార్థి ఎన్ కార్తీక్ రెడ్డి తన చిన్న తనం నుండే డ్రాయింగ్ వేయడం నేర్చుకున్నాడు. ఇందులో భాగంగా మన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చిత్రం (డ్రాయింగ్ ద్వారా) మంగళవారం రోజున గీసి అనంతరం స్కూల్లో ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో విద్యార్థులు విద్యతో బాటుగా వారిలో దాగి ఉన్న అద్భుత ప్రతిభ వెలికి తీయడం లో తాము, తమ అధ్యాపక బృందం కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ**
**వరంగల్ బహిరంగ సభ పోస్టర్ విడుదల..**
**ఈ నెల 24న తరలిరండి..**

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవ ఉద్యమాలను అనిచి వేసేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారని, తక్షణమే దేశంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ దాడులను నిలిపివేయాలని శాంతి చర్చలకు ఆహ్వానించాలని, కాల్పుల విరమణ పాటించాలని రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేసారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో స్వచ్ఛంద సంస్థల నాయకులు, సామాజిక నేతల ఆధ్వర్యంలో ఈ నెల 24న వరంగల్ అంబేద్కర్ భవనంలో జరపతలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ, వేదిక జిల్లా కో కన్వీనర్ కొత్తూరి ఇంద్రాసేనా ఆధ్వర్యంలో కరపత్రం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వేదిక కన్వీనర్ కొత్తూరి ఇంద్రాసేనా మాట్లాడుతూ ఆదివాసీల హత్యకాండను నిరసిస్తూ, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, తక్షణమే పోలీసు క్యాంపు ఎత్తి



వేయాలని కాల్పుల విరమణ పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆమాయక గిరిజనులను, ఉద్యమ కారులను కాల్చి చంపడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని వారు ఆవేదన వ్యక్తం చేసారు. భారత ప్రభుత్వం 1/70 యాక్ట్‌లు తక్షణమే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు మాట్లాడుతూ అటవి హక్కుల పరిరక్షణ చట్టం పేసా చట్టం గ్రామ సభ తీర్మాణాలు అమలు పర్చాలని, ఆదివాసీలను చంపే హక్కు ఎవరికి లేదని తేల్చి చెప్పారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 21లో జీవించే హక్కు ఎవరు కాలరాయద్దని సూచించారు. తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు మాట్లాడుతూ ఈ దేశ సంపదపై హక్కు కొంత మంది కార్పోరేట్లకు మాత్రమే లేదని, ఈ దేశ సంపద దేశంలోని ప్రజలందరిదని ఆయన అన్నారు. అడవిలో జీవిస్తున్న ఆదివాసీల సహాజ సంపద ఆది వాసీలకే దక్కాలని, కార్పోరేట్ సంస్థలకు కట్టుబెట్టే ప్రయత్నాలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఆగష్టు 24వ తేదిన హన్మకొండ-వరంగల్‌లో ఆదివాసీల హక్కుల సంఘీభావ పొరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, మేదావివర్గాలు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, దళితసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఆర్టీసీ జెఎసి చైర్మన్ ఠాగూర్ సింగ్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, తాళ్లపెల్లి కుమార స్వామి, న్యాయవాది సత్తిరెడ్డి, సదానందం, గుల్లి మురళి, మహేందర్‌రెడ్డి, మల్లగౌడ్, బండి రమేష్‌లతో పాటు పలువురు సామాజిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గతించిపోయిన కాలాన్ని కళ్లముందు కదిలించే సృజనాత్మకత ఈ ఫోటోగ్రఫీ..

**ఫోటోగ్రాఫర్ తిరుపతి..**

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** వర్తమానం నుండి గతించిపోయిన జ్ఞాపకాలను ఈ లోకానికి తీసుకువచ్చే మహాఅద్భుతం సృజనాత్మకమైన ఫోటోగ్రఫీ అని, మన జీవితంలో గడిచిన క్షణాలను శాశ్వతంగా మన కళ్లముందు నిలుపుతూ, మన గాధలను, మన బాధలను, గత స్మృతులను నెమరవేసుకునే ప్రత్యేక్ష దర్పణం ఫోటో అని ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ బిట్ల తిరుపతి అన్నారు. చిన్ననాటి నుండి ఎంతో మక్కువతో ప్రకృతిలోని పంచభూతాలను అవకాశం చిక్కినప్పుడల్ల తన గురువుల వద్ద నేర్చుకున్న ఫోటోగ్రఫీ శిక్షణకు తనలో దాగివున్న సృజనాత్మకతను జోడించి, ఫోటోలు తీయడం జీవితంలో హాబీగా మారి పోయిందని, ఈ ఫోటోగ్రఫీతోనే నేడు నా కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తిరుపతి అన్నారు. ఈ వృత్తిని దైవంగా భావించి, మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రఫీలో, వీడియోగ్రఫీలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అవపోతన చేసుకుంటూ కొత్త తరహాలో ప్రజల మనో



భావాలకు అనుగుణంగా వృత్తిని కొనసాగిస్తున్నానని, ఈ వృత్తి పట్ల నాకు ఎంతో గౌరవం ఉందన్నారు. 2000 సంవత్సరం నుండి గత 25సంవత్సరాలుగా ఈ ఫోటోగ్రఫీ వృత్తి నాకు, నా కుటుంబానికి అన్నం పెడుతుందని, జీవితకాలం ఈ వృత్తిలోనే కొనసాగుతానని, నాలాంటి ఎందరో ఫోటోగ్రఫార్‌లు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, ఈ సమాజానికి సృష్టిలో నిగుడంగా నిలిచిపోయిన దృశ్యాలను చిత్రకరిస్తూ ఈ నవతరానికి ఈ ఫోటోగ్రఫీ భూతాకాలాన్ని రేపటి వర్తమానానికి అందిస్తూ కాలంతో పరిగెడుతున్నాం. ఈ ఫోటోగ్రఫీని అన్ని వర్గాల ప్రజలు సృష్టి ఉన్నంత వరకు ఆదారించి, ఆశీర్వదిస్తారని ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిని అందిస్తారని ఆశీస్తున్నానని బెస్ట్ ఫోటోగ్రాఫర్‌గా ఎన్నో అవార్డులు అందుకున్న బిట్ల తిరుపతి ప్రభాతవార్తతో తన అనుభవాన్ని పంచుకున్నారు.

# రైతులు యూరియా వాడకంలో జాగ్రత్తలు పాటించండి

**-- జమ్మికుంట వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** రైతులు యూరియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పంట కాలంలో ఎకరానికి 2 బస్తాల యూరియా మాత్రమే అవసరం ఉంటుందని, ఈ 2 బస్తాల యూరియాని 23 దఫాల్లో పంటకి వెయ్యాలని, 2 బస్తాల యూరియా ఇప్పటికే వేసిన రైతులు మూడవ బస్తా వేయవలసిన అవసరం లేదని తెలిపారు. 2 బస్తాలకు మించి యూరియా వాడినప్పుడు పంట ముదురు ఆకుపచ్చ రంగులో మారి పురుగు వ్యాధి సోకడానికి అణుకువగా తయారవుతుందని, దీని వలన పురుగుమందుల పిచికారి పెరిగి పెట్టుబడి అధికం అవుతుందన్నారు. 2 బస్తాల యూరియా వాడిన తర్వాత 2 సార్లు నానో యూరియా 1 బాటిల్ రూ. 225 ను పిచికారి చేసినట్టయితే పంట ఆరోగ్యంగా ఉండి, పెట్టుబడి తగ్గి, 1015 మేర దిగుబడి పెరిగే అవకాశం ఉందని అన్నారు. నానో యూరియాను ఎకరానికి ఒక దఫాకీ 1 బాటిల్ 500 ఎమ్ఎల్ రూ. 225 చొప్పున 2 సార్లకు పిచికారి చేయాలని తెలిపారు. నానో యూరియాను అవసరమున్న ఇతర పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చునని తెలిపారు. రానున్న 3 రోజులు అధిక వర్షాలు ఉన్నందున పై పాటుగా యూరియా ను వేయవద్దని, వేసినట్లయితే నీటిలో కొట్టుకుపోయి వృధా అవుతుందని తెలిపారు. ఒక్క యూరియా బస్తా పై ప్రభుత్వ సబ్సిడీ రూ. 2183 గా ఉన్నదని, చాలా విలువైన యూరియా ను పొదుపుగా శాస్త్రవేత్తలు వ్యవసాయాధికారుల సూచన మేరకే వాడి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో రైతన్నలు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ కోరారు.

# నీటిని వృధా చేయకండి

**-- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని ఆయన




తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోవాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటి అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**-- పేదలకు అన్నదానం...**



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలో ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడి)లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి మానసిక దివ్యాంగ విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది, నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి, సభ్యులు శ్రీధర్, పవన్, విజయ గిరి రాంబాబు, రత్న కుమార్, శివ, కొక్కుల శ్రీరాములు, పంజాల గణేష్, అవినాష్, కోటగిరి కుమార్, కుమార్, రోహిత్, పొనగంటి విజయ్, విగ్నేష్, రాజు, వరంగంటి శ్రీనివాస్, పొనగంటి రాజు, దొడ్డే అంజి, రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణంలోని క్లబ్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు హుజురాబాద్ మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి పెట్టారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత జ్ఞాపకాలను ఫోటోగ్రఫీ వల్ల మధుర స్మృతులుగా జీవితంలో గుర్తుంచుకునే విధంగా తయారు చేస్తుందని అన్నారు. తన మనసులోని భావాలను ఫోటోగ్రాఫర్ ఫోటో ద్వారా చూపుతాడని, అలాంటి అద్భుతమైన కళ ఫోటోగ్రాఫర్లకు మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు, యాకుబ్ ఆలీ, కుమార్, రాజేందర్, శ్రీనివాస్, రాజేష్, మురళి, రమేష్, రసూల్, అంజద్ ఖాన్, శ్రీధర్, శ్రీశైలం, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎల్లంపల్లిలో పకడ్బందీగా నీటి నిర్వహణ జరపాలి.
● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
● ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్.
● ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాలపై ఆరా

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది. ఇన్ ఫ్లో ఎంత ఉంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రస్తుతం 35



గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ



పోలీస్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి రామగుండం మండలంలోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్ఈ సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు, తహశీల్దార్ ఈశ్వర్, ఈఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అధికంగా వాడటం ప్రమాదకరం

జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరియా నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం వలన దానిలో గల నత్రజని పోషకం ఆవిరైపోతుందని అట్టి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్రజని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు. 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని. పోషకం ఉంటుందని, బస్తాలు ముందస్తుగా కొన్ని నిల్వ చేసుకుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపోతాయని అన్నారు. యూరియా బస్తాలు ఇండ్లలో నిల్వ చేసుకుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘ్యాటెన ప్రమాదకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రస్తుత దోసు ఎంత అవసరం ఉందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలని, ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బులు వృధా, మీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. యూరియాను ఒకేసారి పెద్ద మొత్తంలో అంటే ఎకరానికి ఒక బస్తా చొప్పున ఒకేసారి వేస్తే, మొక్క విపరీతంగా ముదిరాకు పచ్చలోకి వచ్చి, చీడ పీడలను ఆకర్షిస్తుందని, పంట కాలం,సాగు ఖర్చు పెరిగిపోతుందని, పూత ఖాతా, పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు. వరి పొలంలో యూరియా వేసినప్పుడల్లా 15 లేదా 20 కిలోల యూరియాను పొడి ఇసుకలో కలిపి పంటకు సమంగా వేసుకోవాలి. అట్లా 15 రోజులకు ఓసారి చెప్పున 4 దఫాలు వేసుకోవాలని, చివరి దశలో యూరియా తో పాటు ఒక 20 కిలోల పొటాష్ కలిపి వేసుకుంటే సరిపోతుందని అన్నారు. యూరియా పంటకు ఎంత మంచి చేస్తుందో అధికంగా వాడితే అంతకంటే ప్రమాదకరమైందని రైతులు తెలుసు కోవాలని జిల్లా వ్యవసాయఅధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (టిజిఎల్‌బికెఎస్) నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల వారసులకు కారుణ్య ఉద్యోగాలు ఇవ్వాలని, లాభాలు ప్రకటించి 40శాతం బోనస్ చెల్లించాలని, నూతన గనులు ప్రారంభించాలని, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని ఈ వినతిలో విజ్ఞప్తి చేశారు. వినతి అందజేసిన వారిలో గౌరవ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య , ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జి.అనురాధ ఉన్నారు.

## రైతులకు అందుబాటులో వ్యవసాయ పనిముట్లు

జూలపల్లి,ప్రభాతవార్త:

వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 లో భాగంగా రైతులకు 50 శాతం రాయితీ పై వివిధ వ్యవసాయ పనిముట్లు అందిస్తునట్లు జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష తెలిపారు. రైతులు ఈ నెల 23 లోగా ధరఖాస్తులను అందజేయాలని అమె సూచించారు. మండలానికి మొత్తంగా 185 వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయగా వాటిలో పవర్ టిల్లర్1, స్ట్రా బేలర్1, బ్రష్ కట్టర్ 2, పవర్ వీడర్1, బ్యాటరీ స్ప్రేయర్లు 136, తైవాన్ పవర్ స్ప్రేయర్లు27, రోటవేటర్లు 8, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ 1, కల్టివేటర్, ఎంబి ప్లవ్, కేజ్ వీలర్లు8 వరకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ పథకంలో సన్న, చిన్నకారు, రైతులు మహిళ రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. రైతులు తమ పట్టా దారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,దరఖాస్తు ఫారం , పాస్ పోర్ట్ సైజు పోటోలను జత చేసి అందజేయాలని సూచించారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎస్సై వేణుగోపాల్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



డ్రగ్స్ మహమ్మారి పట్టణాలు దాటి పల్లెలు చేరుతుందని యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని సుల్తానాబాద్ ఎస్ఐ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీవాణి కళాశాలలో మిషన్ పరివర్తన, బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మద్యపానం, దుమపానం వంటివి జీవితంలో భాగమై బానిసలవుతున్నారని ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారన్నారు. శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతాయని డ్రగ్స్ మహమ్మారి మన సమాజంలో చీడ పురుగులా పట్టి దహించివేస్తుందన్నారు. చదువులో పోటీ పడుతూ ముందంజలో ఉండాలని బాల బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి సే నో టు డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నశాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామలతో పాటు చైల్డ్ లైన్, ఐసీపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేగురుపల్లి వాసి మానస కీ డాక్టరేట్

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన స్కందకాశి మానస రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.సరసిజా పర్యవేక్షణలో "గ్రీన్ సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటీరోసైక్లిక్ లైబ్రరీ అండ్ థెయర్ ఏంటిమైక్రోబియల్ ఆక్టివిటీ "అనే అంశంపై పరిశోధన చేశారు. కాగా ఈనెల 14 విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.బి.సురేష్ కుమార్ మానసకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈసందర్భంగా మానసకు గ్రామస్తులు,బంధువులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# పెద్దపల్లి వార్త



## కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో

ఘనంగా 186వ ప్రపంచ ఫొటో గ్రఫీ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో అని పలువురు వక్తలు అన్నారు. గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ డే వేడుకలు ఫొటో భవన్‌లో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిపిసిసి కార్యదర్శి హాజరై కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు గూడూరు శ్యాంసుందర్, సంఘ సురేందర్, మహిళా ఫొటోగ్రాఫర్లు రెడ్డి రోజా రాణి, ఊట్ల లావణ్య, గుడ్డేల్లి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, కోడి రామకృష్ణ, నస్పూరి రమేష్, తిరుపతి, చిప్ప కుమారస్వామి, వేముల రమేష్, గడ్డం కుమారస్వామి, దాసరి రమేష్, రెడ్డి శ్యాంప్రసాద్, గడమల్ల రఘు, రౌతు రమేష్, నల్లి రాంబాబు, సౌత్ కారి చంద్రకాంత్, గూడూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రతీ ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పలువురు వక్తలు సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మంగళవారం అవగాహన నిర్వహించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసల్వకుండా సన్మార్గంలో నడిచి, మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రవీందర్ రెడ్డి, చైల్డ్ కేర్ డిపార్ట్‌మెంట్ నుంచి వెంకటస్వామి, ఎన్ఎస్ఎస్ పిఓ కె.సదయ్య, కళాశాల ఉపాధ్యాయులు మమత, శ్రీనివాస్, నరసింహరాజు, రాజేందర్ తదితరులున్నారు.

## ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో కృష్ణవేణి విద్యార్థి హవా

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 17న హైదరాబాద్‌లో జరిగిన ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి డి.సాయి రోషన్ సత్తా చాటాడు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సాధించాడు. దాదాపు 2800 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థికి ప్రిన్సిపాల్ సిహెచ్.శైలజ, కోచ్ చందు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ట్రోఫీ, బంగారు పతకం సర్టిఫికేట్ బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు

విద్య, వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించడంతో పాటు నేరాలు చేసిన వారిని తక్షణమే గుర్తించ డానికి సులభతరం అవుతుందని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని రెడ్డి కాలనీలో కెమెరాల ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజల భద్రతను పెంచడంలో సిసి కెమెరాలు పాత్ర క్రియాశీలకంగా ఉంటుందని అన్నారు నేరగాళ్ళను గుర్తించి దర్యాప్తు చేయడంలో సీసీ కెమెరాలు ఉపయోగ పడ తాయని తెలిపారు నేరగాళ్లకు ఒక హెచ్చరికగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని తెలిపారు సేకరించిన సిసి ఫుటేజ్ తో నేరాలను సత్వరం గుర్తించవచ్చని అన్నారు సీసీ కెమెరా ఏర్పాటుకు సహకరించాలని కోరారు అన్ని వ్యాపార సంస్థలలో విద్యాసంస్థలలో కార్యాలయంలో తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నేరాలను నియంత్రించ డానికి, ప్రజల భద్రతను పెంచడానికి ఒక ముఖ్యమైన సాధనం. సీసీ కెమెరాలు. అని తెలిపారునేరగాళ్లకు ఒక హెచ్చరికగా పనిచేస్తాయి నేరాలకు పాల్పడే వారిని నిరుత్సా హపరుస్తాయి. తెలిపారునేరం జరిగినప్పుడు, సీసీ కెమెరాల ద్వారా సేకరించిన వీడియో ఫుటేజీ నేరగాళ్లను గుర్తించడాని నేరాల దర్యాప్తును వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది అన్నారు. బహిరంగ ప్రదేశాలలో, రద్దీగా ఉండే ప్రదేశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరం అనితెలిపారు.పాఠశాలలు విద్యాసంస్థలలో పిల్లల భద్రతను నిర్ధారించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి పేర్కొన్నారు. రవాణా మార్గాలలో సీసీ కెమెరాలు ప్రయాణీకుల భద్రతను పెంపుతాయి అని తెలిపారు. సీసీ కెమెరాలను నేరాలకు ఎక్కువ అవకాశం ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి గుర్రం ఇంద్రసేనారెడ్డి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి పలువురు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఫోటోగ్రాఫర్స్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న బెంచీల కు ఒక బెంచ్ కి కావలసిన డబ్బులను ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ గౌడ్ , యూనియన్ సభ్యులు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి అంజయ్యకు అందజేశారు .కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు కొల్లూరి ఆనందం, సిరిపురం రాజు ,దూసరము, రాజేష్ పవర్ ,నరేష్ ,దండే లింగన్న, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అనుమల్ల మహేష్ ,కోశాధికారి సింహాచలం విశ్వమోహన్, ప్రచార కార్యదర్శి వద్దూరు శశి ,సభ్యులు సామల కిషోర్ ,తెలుకుంట వేణు, పెద్ది శ్రీనివాస్, శ్రీనివాస్ ,శేఖర్ శ్యామ్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- డాక్టర్ కార్తీక్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగంపేట గ్రామంలో మంగళవారం డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 41 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 4 మంది జ్వర పీడితులను గుర్తించి వారి రక్త పూతల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అసంక్రమిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల పై అవగాహన కల్పిస్తూ వారు తీసుకోవలసిన ఆహార అలవాట్ల గురించి వివరించారు. 13 సంవత్సరములు పై బడిన మహిళలందరూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య మహిళా క్యాంపులకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు శ్రీముఖి, తిరుమల, నాగంపేట కార్యదర్శి అంకుస్, కారోబార్ రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే ప్రజల ఆరోగ్యం

-- కమిషనర్ సమ్మయ్య

-- జర్నలిస్టు కాలనీలో హరితహారం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** పచ్చదనంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని కేసి క్యాంపులో జర్నలిస్టు కాలనీలో మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టు కాలనీలో 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం మంచిదన్నారు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత బాగుంటుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ.... పర్యావరణాన్ని కాపాడడానికి మున్సిపల్ చేస్తున్న అన్ని రకాల కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. పచ్చదనం పెరగడంలో మా వంతు పాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తదితర జర్నలిస్టులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో మండల ఫోటోగ్రాఫర్, వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ఐ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ తో పాటు మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు సంగెం మోహన్ ఫోటోగ్రాఫర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఏలే కుమార్, సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి మోహన్, వి. రవి, కళ్యాణం రాజు, గాజుల ప్రవీణ్, దేవరాజు, నాని, తాటిపాముల శ్రీనివాస్, గంజి భాస్కర్, వినయ్, శ్రీనివాస్, షఫీ, దయాకర్, శ్రావణ్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త


## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు 22న ఇంటర్వ్యూలు

మల్యాల, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల నియమకానికి ఈనెల 22న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్యమ్మ ఒక ప్రకటన తెలిపారు, కోరుట్లలోని ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసులో ఆఫీస్ స్టాఫ్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఖాళీల భర్తీకి కనీస విద్యార్హత డిగ్రీ కలిగి ఉండి 2840 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలని, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఉద్యోగం కి ఒక సంవత్సరం అనుభవం కలిగి ఉండాలన్నారు, ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 22న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పనాధికారి 218 నెంబర్ గదిలో నిర్వహించే ఇంటర్వ్యూకి ఉదయం 10,30 కి గంటలకు హాజరు కావాలన్నారు, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9618241371 లో సంప్రదించాలన్నారు

## మల్యాల లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

మల్యాల, ప్రభాతవార్త



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం మల్యాల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేకులు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, అంత కాకుండా ఫోటోగ్రఫీ డే లో భాగంగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్, పలు అవార్డుల గ్రహీత మండలోజు శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో అధ్యక్షులు రాజశేఖర్ కార్యదర్శి నగేష్ కోశాధికారి సంపత్ తో పాటు పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

## ఘనంగా వీధి విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని వైశ్య భవన్ లో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో వీధివిక్రయదారుల మహిళా సంఘాల ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు పలు రకాలైన పిండివంటలను వస్తువులను ప్రదర్శించి విక్రయాలను చేపట్టారు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సందర్శించి రుచులను చూశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి ప్రశాంత్ కుమార్ జూనియర్ సహాయకులు అంజయ్య పలువురు వీధి విక్రయదారులు మహిళా సంఘాలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభకార్యాలకు ఆర్డర్ పైన సప్లై చేస్తామని తెలిపారు

# వేములవాడ వార్త

## ప్రభుత్వ విప్ ను కలిసిన సింగిల్ విండో పాలకవర్గం

ప్రభాతవార్త కొనరావుపే:

కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య తో పాటు సింగిల్ విండో పాలకవర్గం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసులు మంగళవారం కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు సన్మానించారు. సందర్భంగా సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ సింగిల్ విండో పాలకవర్గాన్ని ఆరు నెలల పాటు కొనసాగాలని ప్రభుత్వం పొడిగించిన దానికి సంతోష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసను సన్మానించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా సింగిల్ విండో అభివృద్ధికి కృషి



చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి డైరెక్టర్లు రమేష్ రెడ్డి కిషన్ రెడ్డి పారెల్లి రాజు డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

## భార్యపై క్రికెట్ బ్యాట్ తో భర్త దాడి

చందుర్తి ఆగస్టు19 ప్రభాతవార్త

కుటుంబ కలహాలతో భర్త భార్యపై క్రికెట్ బ్యాట్ తో దాడి చేసిన సంఘటన చందుర్తి మండలం రామరావుపల్లె గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామం చెందిన సంపత్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో భార్య లహరి పై క్రికెట్ బ్యాట్ తో తలపై కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై చందుర్తి ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఈ దాడి గురించి తమకు సమాచారం అందలేదని తెలిపారు,



## వైభవోపేతంగా సామూహిక కుంకుమార్చన

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో వైభవోపేతంగా సామూహిక కుంకుమార్చన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 750 మంది మహిళలు భక్తి శ్రద్ధలతో లలితా సహస్రనామ పారాయణం చేసుకుంటూ కుంకుమార్చన నిర్వహించారని సంఘటన మంత్రి గుమ్మల సత్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త తెలంగాణ సామాజిక సమత శోభారాణి మాట్లాడుతూ మహిళలు సామూహికంగా పూజలు నిర్వహించడం వల్ల హిందూ ఐక్యత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్, కార్యదర్శి ఆదిమూలం విద్యా



సాగర్, తెలంగాణ గోరక్ష సభ్యులు ఊట్నూరి రాధాకృష్ణన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప రాణి, కర సేవకులు ఘర్షకుర్తి వెంకన్న, గడప కిషోర్ రావు, నాగుల రాములు, గౌరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చీకోటి సంతోష్ తదితరులున్నారు.

## అమ్మవారికి అగ్గిపెట్టేలో పట్టే పట్టు చీర సమర్పణ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి సిరిసిల్ల సాయి నగర్‌కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గి పెట్టేలో ఇమిడే పరిమళించే పట్టుచీరను సమర్పించారు. ఆలయ కార్య నిర్వహన అధికారి రాధాబాయికి మంగళవారం ఈ చీరను అందజేశారు. 5.5 మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పు, 250 గ్రాముల బరువుతో పట్టు దారాలతో, బంగారు జారి సహా 21 రకాల సుగంధ ద్రవ్యాలతో ఈ చీరను తయారు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదిక ఆశీర్వచనాలు పలకగా, ఈఓ రాధాబాయి నల్ల విజయ్‌కు శేషవస్త్రం కప్పి, ప్రసాదం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

## రాజన్న సేవలో కెసిఆర్ సతీమణి శోభ

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం మాజీ సిఎం కెసిఆర్ సతీమణి శోభ దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోకి చేరుకున్న ఆమెకు స్థానిక బిఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు, కార్యకర్తలున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన రహదారి విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. రహదారి విస్తరణలో భాగంగా కూల్చి వేయబడిన ఇళ్ల మట్టి వ్యర్థాలను తొలగించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయం నుంచి మూల వాగు వంతెన వరకు ప్రధాన రహదారి రూ.47కోట్లతో వెడల్పు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మట్టి వ్యర్థాల తొలగింపు పూర్తి కాగానే వేమలవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రోడ్డు పనులు పూర్తి అవుతాయని తెలిపారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మం గళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. .

## మాజీ సిఎం కెసిఆర్ సతీమణికి రాజన్న చిత్రపటం అందజేసిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మాజీ సీఎం కెసిఆర్ సతీమణి శోభమ్మ, మనువడు హిమాన్షులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శోభమ్మకు బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు రాజన్న చిత్ర పటాన్ని అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సెలర్లు, పట్టణ, మండల సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## మంత్రి కొండా సురేఖ జన్మదినాన్ని పురస్కరించుకొని

వేములవాడ, ప్రభాతవార్త.

దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ జన్మదినం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రి ఆరోగ్య, ఆయురారోగ్య సంపత్తుల కోసం ఈ సందర్భంగా పూజలు చేపట్టారు. ఆలయ ఈఓ రాధాబాయి ఈ పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

## డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యునిగా బూర సదానందం

వేములవాడ, ప్రభాతవార్త.

డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యునిగా నూకలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యునిగా పదవీ రావడం నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. నా పదవీ కోసం కృషి చేసిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ నాయకులు దశరథం తిరుపతి, పర్శ రాములు, కమలాకర్ రెడ్డి, చక్రపాణి మల్లేశం, విష్ణు ప్రసాద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

చందుర్తి,ఆగష్టు 19: ప్రభాతవార్త



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో మండల , వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రేణుకా మాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో అసోసియేషన్ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేశారు, అనంతరం కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ సోషల్ అధ్యక్షులు రాపెల్లి గంగాధర్, కోశాధికారి బత్తుల ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సురేష్,సభ్యులు లింగయ్య,రాంప్రసాద్, శ్రీకాంత్, రమేష్, సుభాష్,సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులు నిబంధనలో పాటించాలి

చందుర్తి,ఆగష్టు 19: ప్రభాతవార్త

డీజే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చందుర్తి సిఐ. వెంకటేశ్వర్లు అన్నారు,చందుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది డీజే నిర్వాహకులను మంగళవారం తాహాసిల్దార్ సిహెచ్. శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల నిర్వాహకులకు డిజె సౌండ్ సిస్టంను అద్దెకు ఇవ్వకుండా ముందు జాగ్రత్తగా వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా,భక్తి భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.నిబంధనలు ఉల్లగించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజే యజమానులు కౌన్సిలింగ్ లో ఇచ్చిన హామీని తప్పక పాటించాలని సూచించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## బీడీ స్కాలర్ షిప్ లకు దరఖాస్తుల ఆహ్వానం

చందుర్తి, ఆగష్టు 19: ప్రభాతవార్త

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎల్.రాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి ప్రోత్సాహక స్కాలర్ సిప్ ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.1నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆగస్టు 31 లోగా,ఇంటర్ నుంచి డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సు చదివే విద్యార్థులకు అక్టోబర్ 31 వరకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థి పాస్ మార్క్ మెమో, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రం కార్మికురాలి బీడీ కంపెనీ,గుర్తింపు కార్డు అపాయింట్మెంట్ లెటర్ సంబంధించిన పత్రాలతో బుధవారం చందుర్తి రైతు వేదికలో ఉదయం 11 గంటల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె తెలిపారు.

## విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలి.

ప్రభాతవార్త కో నరావుపేట

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని మండల విద్యాధికారి మురళి నాయక్ అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి టి ఎల్ ఎం మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ టీచర్ లెర్నింగ్ మెటీరియల్ను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తయారుచేసిన వస్తువులను విద్యార్థులకు బోధించారు. వివిధ రకాలుగా తయారుచేసిన టిఎల్ఎం పరికరాలు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ రాజేశం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై విషం చిమ్ము తున్న కాంగ్రెస్ నాయకులు

**పార్వతీ బ్యారేజి గేట్లు ఎందుకు ఎత్తారో జవాబు చెప్పాలి**
**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని,ప్రభాతవార్త:**

గోదావరినదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన చేయని కాంగ్రెస్ నాయకులు, నేడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని ప్రయత్నం చేయటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు పడి ఎగువనుంచి భారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్ల వృధాగా పోతుంటే గోదావరినది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. నీళ్ల వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగ పడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్పున్నారని,కానీ పార్వతీ బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు



చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదా వరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగు పడుతుందన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## సహకార సంఘం లో రైతులకు అందుబాటులో యూరియా

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని రూరల్, ప్రభాతవార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని లో 900 యూరియా బస్తాలు అందు బాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పిఎసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం, ఆధార్ జిరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని, రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.

## క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చు

**క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం**
**టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్**

**ముత్తారం, ప్రభాతవార్త:**



క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చని టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆమ్ సెంటర్ల టిబి ఛాంపియన్స్‌ను ఆయన కలిసి మాట్లాడారు. జూన్ జూలై నెలలో చేసిన పని గురించి అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధి నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ ఆత్మాభిమానంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, హెచ్ఈఓ, హెల్త్ సూపర్ వైజర్, ఎఎన్ఎంలు, ఆశాలున్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని సుల్తానాబాద్ సిఐ సుబ్బా రెడ్డి, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో కందుకూరి పద్మ ప్రకాష్ దంపతుల పెద్ద కుమారుడు సాయి నిఖిల్ యు.ఎస్.ఎ పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఆయిల రమేష్, బిరుదు కృష్ణ, సామల హరికృష్ణ, కొమురెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఫొటో ఎన్నో మాట్లాడలేని అనుభూతులకు సాక్ష్యం

**ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు**

**ముత్తారం, ప్రభాతవార్త:**



ఒక ఫోటో ఎన్నో మాట్లాడలేని అనుభూతికి సాక్ష్యం అని ముత్తారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముత్తారం మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమ వీరస్వామి అన్నారు. ముత్తారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్తారం చౌరస్తాలో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఫోటో 100 ప్రశ్నలకు సమాధానమని అన్నారు. ఎన్నో మధుర జ్ఞాపకాలను బంధించే చిత్రమే ఫోటో అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వైద్య రాజేందర్, ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్, దేశిని రాజు, గోస్కుల కుమారస్వామి, చారి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 186వ అంతర్జాతీయ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



యైటింక్లయిన్‌కాలనీ ఫొటో అండ్ వీ యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త, డియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వంలో 186వ అంతర్జాతీయ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ 3 ఎస్ఓటూజిఎం రాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఎస్ఓటూజిఎంను ఫొటో గ్రాఫర్లు సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అమ్ము చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గూడెల్లి తిరుపతి, కోశాధికారి నిమ్మల కుమార్, రాంపాప, శంకర్, శ్రీనివాస్, అనిల్, ఓదెలు, కుమారస్వామి, మోహన్, వెంకట్, శ్రావణ్, గుండా అశోక్, అఖిల్, సాగర్, రామంచ సాగర్ కుమార్, సంపత్ తదితరులున్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ 2025 26వ స్కూల్ గేమ్స్ ఈనెల 22 నుండి 23 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 9:30 గంటలకు నిర్వహించనున్నట్లు జూలపల్లి మండల విద్యాధికారిని కె. సరస్వతి అధ్యక్షా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 22 న బాలికల అండర్ 14, అండర్ 17 కోకో, కబడ్డీ,వాలీబాల్,అథ్లెటిక్స్, 23న బాలుర అండర్ 14 అండర్ 17 కబడ్డీ, కోకో,వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహించబడతాయన్నారు. మరింత అదనపు సమాచారం మండల కన్వీనర్ దాసరి రమేష్ ని ఈ క్రింది నంబర్లను 8179840265,8919457894, సంప్రదించాలని మండల విద్యాధికారి సరస్వతి తెలిపారు.

## దేవస్థాన చైర్మన్ కు ఘనంగా సన్మానం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన చీకట్ల మొండయ్య ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు బిరుదు కృష్ణ, గజబింకర్ శ్రీనివాస్, మియాపురం శ్రీనివాస్ లు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమ శివుని అనుగ్రహంతో ఓదెల మల్లికార్జు న దేవాలయ చైర్మన్ గా అవకాశం లభించినందుకు, దేవాలయ అభివృద్ధికి పాటు పడే భాగ్యం దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## సబ్సిడీ వ్యవసాయ పరికరాలకై దరఖాస్తుల ఆహ్వానం

**మండల వ్యవసాయాధికారి అనూష**

**ముత్తారం, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 2025 26 సంవత్సరానికి 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో మండలానికి పంపులు, పవర్ స్ప్రేయర్, రోటో వేటర్, సీడ్‌కం ఫర్టి డ్రిల్, పవర్ టిల్లర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, స్ట్రాబెయిలర్, పవర్ విడర్ పరికరాలను కేటాయించిందని తెలిపారు. చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50శాతం సబ్సిడీపై ఈ వ్యవసాయ పరికరాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్‌తో నడిచే పరికరాలు కావాల్సిన రైతులు ఆర్‌సి వారి పేరు మీద ఉండాలని సూచించారు. రైతులు తమ యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో తీసుకొని వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలని సూచించారు.

## గొల్లపల్లిలో ఎఫ్ ఎల్ ఎన్, టిఎల్ఎం మేళ

గొల్లపల్లి, (ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి చెరుకు రాజన్న ఆధ్వర్యంలో ప్రాథమిక తరగతులకు సంబంధించి ఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళ కార్యక్రమం నిర్వహించారు. తాహసిల్దార్ ఎండి మజీద్, ఎంపీడీవో సామ రామిరెడ్డి మేలాను ప్రారంభించారు. ముఖ్య అతిథి గా జిల్లా విద్యాధికారి రాము హాజరయ్యారు. ప్రాథమిక తరగతుల పిల్లలకు ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించే క్రమంలో సులభంగా అర్థం చేయించడానికి ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆట, పాటలు, కథలు వంటి కృత్యాల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా నేర్చుకోవడం కొరకు ఉపాధ్యాయులు చే తయారు చేయబడిన లో కాస్ట్ నో కాస్ట్ బోధనాభ్యాస సామాగ్రి నీ ప్రదర్శించారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన టిఎల్ఎం ప్రదర్శించారు. ఇట్టి మేళాకు న్యాయ నిర్ణేతలుగా సంది శ్రీనివాస్, అనిత ,మంజుల లు వ్యవహరించారు. విజేతలుగా పదిమంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. మేళలో పాల్గొన్న ఉపాధ్యాయులను, విజేతలు డిఈఓ అభినందించారు. గొల్లపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం మహేందర్, సిఆర్పీలు అల్లాడి ప్రభాకర్ ,కడారి రాజేందర్, చిర్ర లచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## రాజారాంపల్లి చౌరస్తా

,ఎండపల్లి,(ప్రభాతవార్త,

ఎండపల్లి నూతన మండలంగా ఏర్పాటు కావడంతో కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిపై ఉన్న రాజారాంపల్లి గ్రామం పేరుగాంచిన పశు వార సంతతో పాటు వర్తక వాణిజ్య దుకాణ సముదాయాలు, కూరగాయల సంత ఉండడంతో పాటు ఉమ్మడి జిల్లానుండే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు మండల కేంద్రంతోపాటు, జిల్లా కేంద్రానికి వెళ్లడానికి వివిధ పనులపై రాజారాంపల్లి గ్రామానికి రావడంతో నిత్యం రద్దీ నెలకొంటుంది. జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లడానికి వివేకానంద చౌరస్తా ప్రధాన కేంద్రం కాగా ఈ చౌరస్తా కు ఎడమ వైపు చౌరస్తా(జగిత్యాల వెళ్ళే దారి)చిన్నది గా ఉండడం తో భారీ వాహనాలు లోడ్ తో ప్రయాణించే వాహనాలు, బస్సులు మూల మలుపు వద్ద తిరగడానికి డ్రైవర్లు నానా కష్టాలు పడుతున్నారు. మంగళ వారం చౌరస్తా లో భారీ వాహనం మూల మలుపు వద్ద ఇరుక్కు పోవడంతో ట్రాఫిక్ రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. గతంలో వివేకానంద చౌరస్తా లో భారీ వాహనాలు వివేకానంద విగ్రహం గద్దెను ఢీ కొని మరమ్మతులకు గురైన సంఘటన లు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇప్పటికైనా వివేకానంద చౌరస్తా ను విస్తరించాల్సిన అవసరం ఉందని, రోడ్డు కి ఇరువైపుల డ్రైనేజీ విస్తరణ, డివైడర్ లు ఏర్పాటు, చేయాలని ఆ దిశగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బుగ్గారం మండల కేంద్రంలో జిల్లా ఉప వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

బుగ్గారం ప్రభాతవార్త 19

జగిత్యాల జిల్లా బుగ్గారం పరిసరాలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారులుసీజనల్ వ్యాధుల పట్ల అవగా మండల కేంద్రంలో జిల్లా ఉప వైద్యాధికారి మంగళ వారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బుగ్గారం కు చెందిన ఓ వ్యక్తి ఉపాధి నిమిత్తం గత కొంత కాలంగా ధర్మపురిలో ఉంటున్నాడు. అక్కడ ఆయనకు జ్వరం సోకి ఎంతకీ తగ్గడం లేదు. తీవ్ర జ్వరంతో బాధ పడుతున్న ఆవ్యక్తి జిల్లా ఏరియా ఆసుపత్రిలో, తర్వాత కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించు కుంటున్నారని తెలిసింది. విషయం తెలుసుకున్న జిల్లా ఉప వైద్యాధికారి ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది బుగ్గారంలో కూడా మంగళ వారం ఆకస్మికంగా పర్యవేక్షి ంచారు. బుగ్గారంలోని పలు ప్రాంతాలలో వారు స్వయంగా వెళ్ళి పరిసరాలను పరిశీలించారు. ఇండ్లలోని వివిధ పాత్రల్లో, పాత కుండల్లో, కూలర్లలో నిలువ ఉన్న నీటిని, లార్వాలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రం చేయించి ఆయిల్ బాల్స్ వేశారు. దోమలను చంపేందుకు, తరిమి కొట్టేందుకు మందులు పిచికారి చేయించారు. గ్రామస్తులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి అవగాహన కల్పించారు.

## డాక్టరేటు పట్టా అందుకున్న పెగడపల్లి మండల యువకులు

పెగడపల్లి, (ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన కోలపూరి చంద్రశేఖర్ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ లో భారత్ రాజకీయాలు ఎన్నికల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కొత్త విధానాలపైన చేసిన పరిశోధనకు గాను, మండలంలోని వెంగలాయి పేట్ గ్రామానికి చెందిన గూడూరి కైలాసం ఎకనామిక్స్ విభాగంలో పరిశోధనకు గాను ఇద్దరు యువకులకుఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో మంగళవారం జరిగిన 84వ స్నాతకోత్సవం లో ఇస్రో ఛైర్మన్ డా. నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర గవర్నర్ రాధకృష్ణన్ , వైస్ ఛాన్సలర్ ప్రొ కుమార్ , ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ ఖాసీం , పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ కృష్ణ కుమార్, ప్రొ శ్రీలత , ప్రొ చల్లమల వెంకటేశ్వర్లు , మాజీ యూజీసీ డీన్ ప్రొ గడ్డం మల్లేశం తదితరులు పాల్గొన్నారు. డాక్టరేట్ పట్టా అందుకున్న యువకులు కోలపూరి చంద్రశేఖర్, గూడూరి కైలాసం లను మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.




## పెరిగిన గోదావరి నీటిమట్టం

.ధర్మపురి, (ప్రభాతవార్త.



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంతో పాటు ఎస్ ఆర్ ఎస్పీ, కడెం ప్రాజెక్టుల.నుండి నీటిని వదలంతో ధర్మపురి గోదావరి నీటిమట్టం పెరిగింది. స్థానిక సంతోషిమాత దేవాలయం ముందు ఉన్న మెట్లు మునిగిపోవడంతో గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్థానిక అధికారులు గోదావరి నదిలోకి ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## గొల్లపల్లి లో వ్యవసాయ మోటార్ల దొంగతనం

గొల్లపల్లి, (ప్రభాతవార్త :

గొల్లపల్లి శివారులో మూడు రోజుల వ్యవధి లో రెండు వ్యవసాయ మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు . గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన బొల్లారపు రాజలింగం కు రాపల్లి రోడ్ లో గల వ్యవసాయ బావి వద్ద నుండి రెండు రోజుల క్రితం వ్యవసాయ మోటార్ ను ఎవరో దొంగిలించారు. గుంజపడుగు రోడ్డులో గల గొల్లపల్లి అంజన్న తన వ్యవసాయ బావి వద్దకు మంగళవారం ఉదయం వెళ్లగా పైపులు తొలగించి ఉండడంతో సోమవారం రాత్రి వ్యవసాయ మోటార్ను దొంగలు ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. వర్షాలు పడుతుండటం తో రైతులు పొలాల వద్దకు వెళ్లకపోవడంతో దొంగలు ఇదే ఆదనుగా మోటార్లను ఎత్తుకెళ్లారు. గత సంవత్సరం కూడా రాజలింగు వ్యవసాయ బావి వద్ద నుండి మోటార్ను ఎత్తుకెళ్లారనిఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ల దొంగతనం విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు బాధిత రైతులు తెలిపారు. అలాగే గత సంవత్సరంలో మండలంలో వేనుగుమట్లకి రైతుకు చెందిన వ్యవసాయ మోటార్లు నెల వ్యవధిలో రెండు మోటార్లు ఎత్తుకెళ్లారు, లక్ష్మీ ్మపూర్ లో గ్రామపంచాయతీ చెందిన మోటార్, శ్రీరాములపల్లి, చందోలి, దట్నూర్, బొంకూర్ ,వెంగలాపూర్లలో కాపర్ వైర్లు, మోటార్లు ఎత్తుకెళ్లిన ఘటనలు ఉన్నాయి. పోలీసులు నిఘా పెంచి మోటార్ల దొంగతనం జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



## డాక్టరేట్ పట్టాను పొందిన ఇరువురు ధర్మపురి వాసులు.




ధర్మపురి, (ప్రభాతవార్త.

ధర్మపురికి చెందిన గుండి శ్రీనివాస్, రావర్తి శ్రీనివాస్ లు పీహెచ్డీ పూర్తి చేయగా హైదరాబాదులో నిర్వహించిన డాక్టరేట్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో వీరిపురికి పట్టాలు పంపిణీ చేశారు. గుండి శ్రీనివాస్ సంస్కృతంలో, రావర్తి శ్రీనివాస్ తెలుగు ఓరియంటల్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాలను పంపిణీ చేయగా, స్థానిక పలువురు విద్యావంతులు ఇరువురిని అభినందించారు.

## షాపుల వేలం ద్వారా దేవాలయానికి ఏటా 7.89 లక్షలు ఆదాయం

ధర్మపురి,(ప్రభాతవార్త

.ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ లోని 8 షాపులకు వేలంపాట నిర్వహించగా దేవాలయానికి ప్రతి ఏటా రూ.789600 ఆదాయం సమకూరనుంది. స్థానిక లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం ఉదయం షాపింగ్ కాంప్లెక్స్ లోని 8 షాపులను అద్దెకు ఇచ్చేందుకు వేలంపాట నిర్వహించారు. ఒక్కొక్క షాప్ కు ఫీల్డ్ కవర్లో హెచ్చు వేలాన్ని పొందుపరచిన వారిని పరిగణలోకి తీసుకొని వారికి వేలం హక్కులను కల్పించారు. వేలం హక్కులు పొందినవారు 3 సంవత్సరాలపాటు ఇట్టి షాపులను అద్దెకు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవదాయశాఖ జిల్లా పర్యవేక్షకులు రాజమౌళి, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను నిండ ముంచిన కావేరి సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : బిజెపి జిల్లా నేత ఎర్రబెల్లి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రైతులను నిండ ముంచిన కావేరి సీడ్స్ యాజమాన్యం న్యాయవిచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని, రైతాంగానికి నష్టపరిహారం ఇప్పించాలని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం ఆయన జమ్మికుంటలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో కావేరి సీడ్స్ యాజమాన్యం మేల్, ఫిమేల్ (హైబ్రిడ్) వరిధాన్యాన్ని కావేరి సీడ్స్ కంపెనీ ఆర్గనైజర్లు గ్రామాలలో వేలాది ఎకరాల వరి సీడ్ రైతులకు ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో కంపెనీ ఆర్గనైజర్లు ప్రతినిధులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పిన విధంగా దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75-85 వేల రూపాయలు ఇస్తామని రైతులకు నమ్మబలికి హామీ ఇచ్చారని, మరికొన్ని ప్రాంతాలలో ఆర్గనైజర్లు రైతులకు ప్రభుత్వ బాండ్ పేపర్లపై షురిటీ రాసి ఇచ్చారని సంపత్‌రావు వెల్లడించారు. కంపెనీ చెప్పిన విధంగా రైతులు వరిపంటలను కంటికి రెప్పలా, కన్నబిడ్డల ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన వేలాది ఎకరాలలో దిగుబడి రాలేదని, కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదని, రైతులు తీవ్రంగా నష్టపోయారని సంపత్‌రావు ఆవేదన వ్యక్తం చేసారు. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందనంగా కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్లు ఇచ్చిన హామీ ప్రకారం నష్టపరిహారం ఎకరాకు 75వేల రూపాయలు ఇవ్వవల్సి ఉండగా, 5నెలలు గడిచినప్పటికి 5రూపాయలు కూడా రైతులకు ఇవ్వకుండా రైతులను ఆర్గనైజర్లు ఇండ్ల చుట్టూ తిప్పుకుం టున్నారని సంపత్‌రావు కావేరి సీడ్స్ యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒక్కొక్క ఎకరానికి రైతులు వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి, దిగుబడులు రాక అప్పులపాలైన రైతుల పట్ల కావేరి సీడ్స్ కంపెనీ యాజమాన్యం ఆర్గనైజర్లు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటన్నారు. రైతులు ఆర్గనైజర్ల ఇంటి చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయిన రైతులకు గత్యంతరం లేక రెండు రోజుల క్రితం శంకరపట్నం మండలంలోని మొలంగూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కావేరి సీడ్స్ కంపెనీ ముందు వందలాది మంది రైతులు వర్షంలో గంటల తరబడి తడుస్తూ ధర్నా చేసారని, అయినప్పటికి రైతులపై కనికరం లేని కావేరి సీడ్స్ యాజమాన్యం అక్కడకు వచ్చి, రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని సంపత్‌రావు మండి పడ్డారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభు త్వం, అధికార యంత్రాంగం కానీ, కాంగ్రెస్ నాయకులు కానీ, ఈ రోజు వరకు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని సంపత్‌రావు వాపోయారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం సహాకా రంతో రైతులను తీవ్రంగా దగా చేసి, కొట్లాది రూపాయలు దండుకున్న కావేరి సీడ్స్ యాజమాన్యం ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ పెద్దల అండదండలతో రైతులను మరోమారు మోసం చేస్తూ, వారి జీవితాలతో చెలగాటం ఆడుతు న్నారని బిజెపి నేత సంపత్‌రావు తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం రైతాంగానికి జరిగిన నష్టాన్ని నిజానిర్ధారణ చేసి, కంపెనీ రైతులకు ఇచ్చిన అగ్రిమెంట్లను పరిశీలించి, రైతులకు వెంటనే డబ్బు చెల్లించాలని లేనిపక్షంలో వేలాది మంది రైతులతో కావేరి సీడ్స్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిజెపి నేత సంపత్‌రావు హెచ్చరించారు.

## పాఠశాలల్లో మెనూ పాటించాలి

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ కచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం చింతకుంట పరిధి శాంతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు తిరుగుతూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్నం భోజనం, బోధన మెటీరియల్, రీడింగ్ కార్నర్ ను పరిశీలించారు.పాఠశాలలో టీవీ పని చేస్తుందా, ఉపాధ్యాయులు ఏం చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదనపు తరగతి గదుల కోసం భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.వారి వెంట ఎంఈఓ ఆనందం, హెచ్ఎం గౌస్ ఖాన్,తదితరులు ఉన్నారు.



## ఇస్రో చెర్మన్ చేతుల మీదుగా... డాక్టరేట్ పట్టా అందుకున్న టిజిఎంఎస్ ప్రిన్సిపల్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వొకేషన్ జరిగింది. ముఖ్య అతిథిగా ఇస్రో ౖచెర్మన్ వి.నారాయణన్ హాజరయ్యారు. ఈ క్రమంలో గవర్నర్ జిస్ను దేవ్ వర్మ, ఓయూ వీసీ ఎం.కుమార్ ప్రొఫెసర్, ప్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్రో ౖచెర్మన్ చేతుల మీదుగా డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా కేసరి సంతోష్ కుమార్ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం, ఉపాధ్యాయుల శిక్షణా ప్రమాణాల పెంపులో విశేష పాత్ర పోషిస్తూ ఆదర్శవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకోవడం పాఠశాలకు మాత్రమే కాకుండా మొత్తం ఉపాధ్యాయ వర్గానికి, రాష్ట్ర విద్యా శాఖకి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టా అందుకున్న ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



## పార్లమెంటరీ ఫర్టిలైజర్స్ కమిటీ ఛైర్మన్‌తో ఎంపీలు భేటీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కేంద్రమంత్రి స్థాయి పార్లమెంటరీ ఫర్టిలైజర్స్ కమిటీ ఛైర్మన్ క్రిటి ఆజాద్‌తో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్, అనిల్ యాదవ్ మంగళవారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం తీవ్రమైన యూరియా కొరతతో సతమతమవుతున్నారని, రాష్ట్రానికి కేటాయించాల్సిన హక్కైన యూరియా వాటాను కేంద్రం ఇంకా పూర్తిగా అందించలేదని తెలిపారు. రైతుల కోసం కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని, కేటాయించిన యూరియాను వెంటనే తెలంగాణకు పంపించాలని డిమాండ్ చేశారు.





## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

### ఇండ్లు భూములు ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను నిజం చేయడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు అందని ద్రాక్షగానే మిగిలింది అర్హులను వదిలి పెట్టి ఇండ్లు భూములు గామంలో ఆర్థికంగా స్థిరపడ్డ వారికి ఇండ్లు కేటా యించారని అని జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ ప్రజలు మోర పెట్టుకుంటున్నారు ఇల్లు లేని వారు ఇందిరమ్మ ఇండ్లు వస్తా యన్న ఆశతో ఎదురు చూస్తుంటే ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిం చడం పట్ల ఇల్లు లేని నిరుపేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు లబ్ధిదారుల ఎంపికలో గ్రామపంచాయతీ అధికారులు ఇందిర మ్మ కమిటీ సభ్యులు నిరక్ష ్యంగా వ్యవహరించి ఇల్లు లేని నిరుపేదలను ఎంపిక చేయ కుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించి అర్హులకు ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేశారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామ స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి సర్వే నిర్వహిం చి నిబంధన ప్రకారం అసలైన అర్హులకు ఇండ్లు కేటాయించాలని పేదలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు గ్రామంలో చాలా కుటుంబాలు సరైన ఇండ్లు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఇల్లు లేని వారికి ఈ పథకం ఆశగా మారిందని వారికి న్యాయం జరిగేలా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు లబ్ధి అందేలా అసలైన లబ్ధిదారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌చే గుండి శ్రీనివాస్ శర్మ కుపీహెచ్డీ పట్టా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వంద సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎంతో మంది మేధావులను, ముఖ్యమంత్రులను,ప్రధానమంత్రులను, సైంటిస్టులను, వ్యాపార వేత్తలను, సాహితీ దిగ్గజాలను జాతికి అందించి మాతృస్థానంలో నిలబడి నేటికిని ఎందరో విద్యావేత్తలను తయారు చేస్తున్న "ఉస్మానియా విశ్వ విద్యాలయం"మంగళవారం ఈనెల19 ఆగస్టు 2025 నాడు 84 వ స్నాతకోత్సవం సందర్భంగా వర్సిటీ చాన్సలర్ హోదాలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మరియు ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేసిన సందర్భంగా సంస్కృత విభాగం నుండి ధర్మపురి గ్రామానికి చెందిన డాక్టర్ గుండి శ్రీనివాస్ శర్మ కు 2024సంవత్సరం, ఆగష్టు నెలలో పీహెచ్డీ పూర్తి చేసినందుకు పట్టాను ఉస్మానియా యూనివర్సిటీ"ఠాగూర్ ఆడిటోరియంలో అందజేసినారు, శ్రీనివాస్ శర్మ "నృసింహ పురాణము ఏక మధ్యయనం"అనే అంశంపై పీహెచ్డీ సంపూర్తి చేసినారు.ఇంతకు ముందు శ్రీనివాస్ శర్మ ఇదే యూనివర్సిటీలో ఎంఫిల్ పూర్తిచేసినారు, శ్రీనివాస్ శర్మ కు పీహెచ్డీ పట్టాను పొందినందుకు ఉస్మానియా యూనివర్సిటీ సంస్కృత అకాడమీ మాజీ డైరెక్టర్ ఆచార్య కే నీలకంఠంఆచార్య పెన్నా మధుసూధన్ సూపర్ వైజర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, జగిత్యాల టీవీ సత్యం, సూర్యం తాజా మాజీ కౌన్సిలర్ శ్రీ హనుమాండ్ల జయశ్రీ రఘున్న, ధర్మపురి గ్రామానికి చెందిన బాల్య మిత్రులు పెద్దంబట్ల దినేష్,వొఘుల నరేందర్,పాత శ్రీనివాస్, పెండ్యాల రాజశేఖర్, చంద్రశేఖర్, పెద్దంబట్ల గద్దె మిత్రులందరూ డాక్టర్ గుండి శ్రీనివాస్ శర్మను అభినందించినారు.



## కాల్వ శ్రీరాంపూర్ వెళ్ళే రోడ్డు విస్తరణ పనుల వేగవంతం : ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పరిశీలించారు.ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని



అన్నారు. కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దాన్నాయక దామోదర్ రావు, గాజుల రాజమల్లు, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో ఇంటి యజమాని మృతి చెందితే రూ.20వేల ప్రభుత్వం ద్వారా పొందండి

**- జాతీయ కుటుంబ లబ్ధి పథకాన్ని పారిశ్రామిక ప్రాంతంలో అవగాహన కల్పించండి**

**- ప్రజల్లో చైతన్యం చేకూర్చి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అర్హులకు ఈ పథకం కింద సహాయం అందించండి**

**- రామగుండం తహశీల్దార్‌కు వినతి అందజేసిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కుటుంబ యజమాని ఏదైనా సందర్భంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్ఎఫ్బిఎస్) ద్వారా 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే ఈ పథకం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేక కుటుంబ పెద్దని కోల్పోయిన నిరుపేదలు సహాయం పొంద లేకపోతున్నారని, వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం రామగుండం తహశీల్దార్ శ్రీ పాద ఈశ్వర్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా మద్దెల దినేష్, గడప శ్రీకాంత్ వినతి పత్రం ద్వారా కోరారు. రోజంత కష్టపడినా తినడానికి తిండి లేక, కట్టుకోవడానికి బట్ట లేక, నివాసానికి సరైన ఇల్లు లేక ఇబ్బంది పడుతూ శ్రమని నమ్ముకుని బ్రతుకులీడుస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, అలాంటి కుటుంబంలో కుటుంబ పోషణకై ఆరుగాలం కష్టపడుతున్న కుటుంబ పెద్ద ఏదైనా అనుకోని ప్రమాదంలో మరణిస్తే వారికి బాసటగా ఎన్ఎఫ్బిఎస్ జాతీయ కుటుంబ లబ్ధి పథకం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకోవటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం గురించి చాలామందికి తెలియకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మండలాల పరిధిలోని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సరిగా అమలుకాని తరుణంలో 100 రోజుల పని దినాలలో కేవలం 40,50 రోజులు మాత్రమే పని దొరుకుతుందని, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ, విష



రసాయనాల వినియోగంతో కూలి పని చేసుకొనే వారికి పని దొరక్క వారి జీవన విధానం దుర్భరమవుతుందని ఆయన అన్నారు. గ్రామీణ, పట్టణ బీద కుటుంబాలు సరైన పని దొరక్క పోషణకు సరిపడే ఆదాయం లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమయంలో పని చేస్తున్న కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం మరింత సంక్షోభంలో పడుతుందని ఆయన అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ పథకం అనుకొన్న టార్గెట్ చేరక అవగాహన లేక నిరాదరణకు గురై అమలు బలహీనంగా మారిందని, కొద్దిమంది సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు బాధిత కుటుంబాలకు ఈ పథకం అమలు చేయాలని మొదటి నుండి కోరుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికీ చాలా మంది సామాజిక కార్యకర్తలకు, ప్రజా సంఘాలకు, దళిత, ఆదివాసీ సంఘాలకు , ప్రజా పక్ష రాజకీయ పార్టీలకు కూడా ఈ జాతీయ కుటుంబ లబ్ధి పథకం గురించి సమాచారం లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. నిరుపేదల కోసం ఈ పథకాన్ని ప్రచారంలోకి తీసుకరావాలని కోరారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి అర్హులైన వారికి కచ్చితంగా పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# బంగారు గనుల్లోకి సింగరేణి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

### త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

### రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సు్న వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

### మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సు్న సింగరేణి దక్కించుకోవడం విశేషం.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

ప్రతీ ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పలువురు వక్తలు సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మంగళవారం అవగాహన నిర్వహించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసల్వకుండా సన్మార్గంలో నడిచి, మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రవీందర్ రెడ్డి, చైల్డ్ కేర్ డిపార్ట్మెంట్ నుంచి వెంకటస్వామి, ఎన్ఎస్ఎస్ పిఓ కె.సదయ్య, కళాశాల ఉపాధ్యాయులు మమత, శ్రీనివాస్, నరసింహరాజు, రాజేందర్ తదితరులున్నారు

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయండి

**మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలన్నారు. జిల్లా సభ్యత్వ నమోదును జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాధ్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాధ్యునిగా, మచ్చకుర్తి చంద్రమోళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాధ్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని వారికి బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల స్కూల్‌లో లక్ష ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ముస్తాఖ్ అలీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులున్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**ఓదెల, ప్రభాతవార్త:**



జీవితంపై విరక్తి చెంది మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గుంపుల గ్రామంలో జరిగింది మృతుని తల్లి ఊరకొండ మధునమ్మ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం గుంపుల గ్రామంలో ఊరకొండ లక్ష్మణ్ (40) కు 8 సంవత్సరాల క్రితం హైదరాబాదులో ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అయి అనారోగ్యం తో బాధపడుతున్నాడు దీనివలన భార్య విడాకులు ఇవ్వడంతో లక్ష్మణ్ పోత్కపల్లి పెట్రోల్ బంకు లో నైట్ డ్యూటీ చేసేవాడు మద్యానికి బానిస అయినాడ తల్లి ఎందుకు మద్యం తాగుతున్నవని మందలించినది తల్లి వంటగదిలో ఉండగా మృతుడు వేరే రూమ్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు తల్లి ఫిర్యాదు మృతుడు ఒక సూసైడ్ నోటు కూడా రాసినాడు. మృతుడి తల్లికి ముగ్గురు కుమారులు ఇద్దరు కూతుర్లు సంతానం కలరు మృతుడు మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అతని తల్లి మధునమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తర్యాప్తు చేస్తున్నామని అలాగే మృతుడు ఒక సూసైడ్ నోట్ కూడా రాశాడని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.